



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 268 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల గురువారం 18 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 268 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA THU 18 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





## గుడివాడ అమర్‌నాథ్ క్షమాపణ చెప్పాలి

- అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడివాడ అమర్‌నాథ్
- మీ ఇళ్లలో కూడా మహిళలు ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్న అనిత
- మహిళలను కించపరిచే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హోంమంత్రి వంగలపూడి అనిత ను ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దావానలంలా మండుతున్నాయి. కూటమి ప్రభుత్వ నేతలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలు, తెలుగు మహిళా విభాగాలు అమర్‌నాథ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. అనిత సైతం దీనిపై స్పందిస్తూ... రాజకీయ ముసుగు వేసుకుని మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే వారిపై తాను కచ్చితంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఇలా మాట్లాడే ముందు తమ ఇళ్లలో కూడా మహిళలు ఉన్నారనే విషయాన్ని

- మిగతా 2లో

## ఓటమి నాలో కసి పెంచింది..

### మంగళగిరి అభివృద్ధిపై లోకేష్ భావోద్వేగం

- మంగళగిరిని రాష్ట్రంలోనే నెం.1గా తీర్చిదిద్దుతానన్న లోకేష్
- జగన్ బెంగళూరులో కాకుండా ఏపీలో నివసిస్తే వాస్తవాలు తెలుస్తాయని చురక
- జగన్ ఎన్ని జన్మలెత్తినా డీఎస్సీని ఆపలేరని వ్యాఖ్య
- కావాలనే వైసీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేస్తున్నారని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన సొంత నియోజకవర్గమైన మంగళగిరిని అన్ని రంగాల్లో నెం.1గా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గెలిచిన మొదటి రోజు

- మిగతా 7లో

## పవన్ కల్యాణ్ గారు.. సీబీఐ విచారణకు ఆదేశించండి



- సాయికృష్ణను లాకప్ డెత్ చేశారన్న అంబటి
- పోలీసులు హత్య చేసి శవాన్ని మాయం చేశారని ఆరోపణ
- పవన్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:23 ఏళ్ల యువకుడు గాదె సాయికృష్ణను లాకప్ డెత్ చేశారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.

- మిగతా 2లో



## గొడ్డలి పార్టీ బతికితే రాష్ట్రానికి అంధకారమే

- గొడ్డలి పార్టీ బతికితే రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందన్న అచ్చెన్నాయుడు
- డీఎస్సీపై చర్చకు రావాలంటూ జగన్‌కు సవాల్ విసిరిన మంత్రి
- వెన్నుపోటు అనే పదానికి జగనే పేటెంట్ తీసుకున్నారని ఎద్దేవా
- ఇకపై జగన్ ప్రతి అబద్ధాన్ని ఆధారాలతో తిప్పికొడతామని స్పష్టీకరణ
- మంత్రి అనితను ఎదుర్కోలేకే వైసీపీ నీచ రాజకీయాలని విమర్శ

- మిగతా 7లో

## ‘ఒప్పందం నచ్చకపోతే మళ్లీ బాంబులేస్తాం’

### ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

- అమెరికా-ఇరాన్ ఒప్పందంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- ఒప్పందం ఇంకా తుది రూపం దాల్చలేదన్న అమెరికా అధ్యక్షుడు
- ఇరాన్ ప్రవర్తనపై కూడా ఘాటు వ్యాఖ్యలు
- ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు సందర్భంగా వ్యాఖ్యలు
- ట్రంప్ ప్రకటనతో అంతర్జాతీయంగా చర్చ

- మిగతా 2లో





## దేశవ్యాప్తంగా ‘ఎల్ నినో’ ముప్పు..

### ఏపీ, తెలంగాణ సహా 12 రాష్ట్రాల్లో వర్షాభావం

- ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 12 రాష్ట్రాలపై ఎల్ నినో ప్రభావం
- ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన కేంద్ర వ్యవసాయ మంత్రి
- ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచన

- మిగతా 2లో

## భారత్‌పై దాడి జరిగితే అండగా ఉంటాం

- భారత్‌పై దాడి జరిగితే అమెరికా అండగా ఉంటుందని ట్రంప్ హామీ
- మోదీ ఉన్నంత వరకు మద్దతు ఉంటుందని స్పష్టీకరణ
- ఒకవేళ కొత్త నాయకుడు వస్తే చెప్పలేనని వ్యాఖ్య
- జీ7 సదస్సు వేదికగా ప్రధాని మోదీ, ట్రంప్ ద్వైపాక్షిక భేటీ

- మిగతా 2లో



## తెలంగాణలో ఆగని వడగాల్పులు.. జూన్ 20 తర్వాతే రుతుపవనాల విస్తరణ

- తెలంగాణలో జూన్ 20 వరకు కొనసాగనున్న పొడి వాతావరణం
- ఉత్తర, తూర్పు జిల్లాలకు మూడు రోజుల పాటు వడగాల్పుల హెచ్చరిక
- సూర్యాపేట జిల్లా మోతేలో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
- హైదరాబాద్, భద్రాచలం వరకు విస్తరించిన నైరుతి రుతుపవనాలు
- రాష్ట్రంలో అక్కడక్కడా ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షాలు

- మిగతా 2లో





## ఇక బ్యాంకుల ఇష్టం చెల్లదు..

### అవసరం లేని పాలసీలు, లోన్లు అంటగట్టొద్దు!

- బ్యాంకుల మిస్ సెల్లింగ్‌పై ఆర్‌బీఐ కఠిన నిబంధనలు
- లోన్ కోసం బీమా పాలసీ కొనాలని బలవంతం చేయొద్దు
- ప్రతి ఉత్పత్తికి విడిగా కస్టమర్ అంగీకారం తప్పనిసరి
- డిజిటల్ వేదికల్లో మభ్యపెట్టే పద్ధతులపై నిషేధం
- 2027 జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త నిబంధనలు

- మిగతా 2లో

## సైబర్ నేరగాళ్లు సమాజానికి పరాన్నజీవులు

### సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

- సైబర్ నేరగాళ్లను సమాజానికి పరాన్నజీవులతో పోల్చిన సుప్రీంకోర్టు
- ఆన్‌లైన్ మోసం కేసులో నిందితుడికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరణ
- అమాయక ప్రజల సొమ్మును కాజేస్తున్నారని ధర్మాసనం తీవ్ర వ్యాఖ్య
- ఎఫ్ఐఆర్‌ల విలీనానికి హైకోర్టులను ఆశ్రయించాలని నిందితుడికి సూచన
- ఇలాంటి నేరస్థులను జైల్లో ఉంచడమే సమాజానికి శ్రేయస్కరం అని వ్యాఖ్య

- మిగతా 2లో






## జగన్ ఆరాటం... నాయకుల పోరాటం ?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ అయితే తెగ ఆరాటపడుతున్నారు. ఆయన గత కొంతకాలంగా చెబుతూ వస్తున్నారు సర్ ప్రక్రియ విషయంలో జాగ్రత్తగా ఉండాలని. సర్ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లను తొలగిస్తారు అని అంటున్నారు. నియోజకవర్గానికి అయిదు వేల ఓట్లు అలాగే బూత్ లెవెల్ లో యాభై ఓట్లు వైసీపీని టార్గెట్ చేసుకున్నారు అని కూడా ఆయన అంటున్నారు. ఈ విషయంలో అధికారంలో కూటమి ప్రభుత్వం ఉంది కాబట్టి పూర్తి అప్రమత్తంగా ఉండాలని జగన్ కోరుతున్నారు.

**మీదే బాధ్యత అంటూ :**
ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినేటర్లు తమ బాధ్యతగా సర్ ప్రక్రియని మోనిటరింగ్ చేయాలని జగన్ కోరుతున్నారు. లేకపోతే తీవ్ర స్థాయిలో నష్టపోతామని కూడా జగన్ స్పష్టంగా చెబుతున్నారు. తాజాగా జగన్ మరో మారు ఇదే తరహా హెచ్చరికలను పార్టీ నేతలకు జారీ చేశారు. ఒక్క ఓటు సర్ ప్రక్రియలో తొలగించినా తిరిగి ఆ ఓటుని చేర్చడం బహు కష్టమని సీనియర్ నాయకుల భేటీలో జగన్ పేర్కొన్నారు. సర్ ప్రక్రియని అంతా అర్థం చేసుకోవాలని జగన్ సూచించారు.

**నాలుగు వారాలు కీలకం :**
ఏపీలో సర్ ప్రక్రియ మొదలైపోయింది. జూన్ 15 నుంచి జూలై 15 వరకూ నెల రోజుల పాటు సర్ ప్రక్రియ సాగుతుంది. ఆ తరువాత ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. అయితే ముసాయిదాలో తప్పు ఒప్పులు చూసుకుని పోయిన ఓట్లను చేర్పించడం కష్టమవుతుందని అంటున్నారు. అది ఒక పెద్ద ప్రహ్సనం. అంతే కాదు అతి పెద్ద తతంగంగా ఉంటుందని అంటున్నారు. అందువల్ల ఈ నాలుగు వారాలే కీలకమని జగన్ పదే పదే చెబుతున్నారు. ప్రతీ ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్ కూడా కష్టపడాలని వారి వెంట నియోజకవర్గం ఇంచార్జి తప్పనిసరిగా ఉండాలని కూడా జగన్ సూచిస్తున్నారు.

**బాబుతో జాగ్రత్త**
ఇక ఏపీలో చంద్రబాబుతో జాగ్రత్త అని కూడా జగన్ అంటున్నారు. బాబు వ్యూహాలలో ఆరితేరిన వారు అని అందువల్ల వైసీపీ ఓట్లు గల్లంతు కాకుండా కంటికి రెప్పలా కాచుకోవాల్సిన అవసరం ఉందని జగన్ అంటున్నారు. ఇక వైసీపీ ఓట్లను పెద్ద ఎత్తున తీసేయడానికి కూటమి కుట్ర చేస్తోంది అని కూడా జగన్ ఆరోపిస్తున్నారు. గ్రౌండ్ లెవెల్ లోకి వైసీపీ యంత్రాంగం మొత్తం దిగితేనే తప్ప సర్ లో వైసీపీ ఓట్ల గల్లంతుని అడ్డుకోలేమని జగన్ గట్టిగా చెబుతున్నారు. నిరంతరం సమీక్షలు కూడా చేయాలని జగన్ కోరుతున్నారు.

**సీరియస్ గానేనా :**
అయితే జగన్ ఆరాటం చాలానే ఉంది కానీ నాయకుల పోరాటం ఆ లెవెల్ లో ఉందా అన్న చర్చ సాగుతోంది. వైసీపీ ఓట్లను రక్షించుకోవాలని జగన్ ఎంత చెబుతున్నా గ్రౌండ్ లెవెల్ కి వచ్చేసరికి ఆ సీరియస్ నెస్ ఎంత అన్న చర్చ కూడా పార్టీలో సాగుతోంది. పార్టీలో ఇంకా యాక్టివ్ నెస్ రాకపోవడం ఒక కారణం అయితే ఇంత చేసినా రేపటి ఎన్నికల్లో తమకు టికెట్ దక్కుతుందా లేదా అన్న డౌట్ కూడా నేతలకు ఉందని అంటున్నారు. మరో వైపు క్యాడర్ లో ఇంకా నిరాశ పోలేదని అంటున్నారు. ఈ రెండేళ్లలో క్యాడర్ ని దగ్గర తీసి కనీసం సమీక్షలు అయినా నిర్వహించకపోవడం వల్లనే ఆ ప్రభావం ఇపుడు పడుతోందా అన్న చర్చ సాగుతోంది. మొత్తానికి చూస్తే అవతల టీడీపీ పూర్తి జోష్ లో ఉంది. ప్రతీ ఓటూ మనదే కావాలని పట్టుదలగా ఉంది. వైసీపీ కూడా పందెం కోడిలా తలపడినపుడే సర్ ప్రక్రియలో ఓట్లు గల్లంతు కావు. మరి రెండు రోజులుగా సర్ సాగుతోంది. వైసీపీ హడావుడి అయితే ఇంకా మొదలు కాలేదనే అంటున్నారు. చూడాలి మరి పార్టీ నేతలు ఏ రకంగా రంగంలోకి దిగుతారో.ం

## తెలంగాణలో ఆగని వడగాల్పులు.. జూన్ 20 తర్వాతే రుతుపవనాల విస్తరణ

తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, ఎండల తీవ్రత నుంచి ప్రజలకు ఇప్పుడిప్పుడే ఉపశమనం లభించే సూచనలు కనిపించడం లేదు. జూన్ 20వ తేదీ వరకు రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాల్లో పొడి వాతావరణమే నెలకొంటుందని, రానున్న మూడు రోజుల పాటు ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదికల ఆధారంగా ఈ హెచ్చరికలు జారీ అయ్యాయి.

బుధవారం ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వడగాల్పులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గడిచిన 24 గంటల్లో సూర్యాపేట జిల్లా మోతేలో అత్యధికంగా 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఖమ్మం జిల్లా ఏడుపాలెంలో 43.5 డిగ్రీలు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది.ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు హైదరాబాద్, భద్రాచలం మీదుగా ప్రయాణిస్తున్నాయి. రానున్న 4–5 రోజుల్లో ఇవి రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించడానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయని అధికారులు తెలిపారు. అయితే, ఉత్తర, మధ్య, తూర్పు జిల్లాల్లో రుతుపవనాలు పూర్తిస్థాయిలో విస్తరించడానికి జూన్ 20–21 వరకు సమయం పట్టవచ్చు. ఈ లోగా పలుచోట్ల సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని, ఆ తర్వాత 2–3 డిగ్రీల మేర తగ్గుముఖం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు.

## దేశవ్యాప్తంగా 'ఎల్ నినో' ముప్పు..

రైతులకు, వ్యవసాయ రంగానికి ఆందోళన కలిగించే ఒక కీలక అప్‌డేట్ వాతావరణ శాఖ నుండి వచ్చింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దేశంలోని దాదాపు 12 రాష్ట్రాలపై 'ఎల్ నినో' తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తమైంది. ఖరీఫ్ 2026 సన్నద్ధతపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే తక్కువగా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని కీలక వ్యవసాయ ఆధారిత రాష్ట్రాలపై ప్రభావం ఉంటుందని తెలిపింది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, ఝార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ ఉన్నాయి.ఈ నేపథ్యంలో, శివరాజ్ సింగ్ చౌహాన్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు తగ్గితే రైతులు నష్టపోకుండా ఉండేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ఉన్న జిల్లా అధికారులు, రాష్ట్రాల వ్యవసాయ విభాగాలు, కృషి విజ్ఞాన్ కేంద్రాలు, ఇతర అనుబంధ సంస్థలతో తక్షణమే సమన్వయ సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. కరువు లాంటి పరిస్థితులు ఎదురైతే ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## పవన్ కల్యాణ్ గారు.. సీబీఐ విచారణకు ఆదేశించండి

- మొదటి పేజి తరువాయి
"సాయికృష్ణను పోలీసులు హత్య చేసి శవాన్ని మాయం చేశారు. దేశంలో ఇంత ఘోరమైన లాకప్ డెత్ ఎక్కడా జరగలేదు" అని ఆరోపించారు. "సాయికృష్ణ మేనమామ నవరంగ్ నా దగ్గరకు వచ్చి జనసేన కార్యకర్తనని చెప్పారు. సాయికృష్ణ తల్లి వేదన ఎవరినైనా కలచివేస్తుంది. పార్టీలకు అతీతంగా ఈ అంశంపై ఉద్యమం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీబీఐ ఎంక్వైరీ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. "పవన్ కల్యాణ్‌కు చేతులు జోడించి వేడుకుంటున్నాను. సీబీఐ విచారణకు ఆదేశించండి. మనం మానవులం కదా" అని అన్నారు. సాయికృష్ణ మేనమామ నవరంగ్ మీడియాతో మాట్లాడుతూ... "ఈ విషయాన్ని పార్టీలకు ముడిపెట్టడం సరికాదు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే దాడి చేసి చంపి దహనం చేయడమా? ఆ తల్లి బాధ ఎవరికీ రాకూడదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

# బాదం పప్పు బాగోతాలు ఎపిసోడ్ -20

# ఎస్ఐ పనితీరుపై మళ్లీ వివాదాల మేఘాలు..!

**వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించిన సమయంలో ఎదురైన ఆరోపణలు, ఉన్నతాధికారుల చర్యలు, మీడియా వర్గాల్లో జరుగుతున్న చర్చలు ఇప్పుడు మరోసారి ప్రాధాన్యత సంతరించుకున్నాయి. షోకాజ్ నోటీసులు, బదిలీలు, ప్రైవేట్ సెటిల్‌మెంట్‌లపై వినిపిస్తున్న ఆరోపణలు, కొందరు ఎల్లో యూ ట్యూబ్ మీడియా ప్రతినిధులతో సాన్నిహిత్యంపై వస్తున్న విమర్శలు శాఖలోనే చర్చనీయాంశంగా మారినట్లు సమాచారం.**

**ఎడిటర్ పెన్ పవర్ భీమవరం, జూన్ 17:**




ప్రభుత్వ సేవలో ఉన్న అధికారులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే కొందరు అధికారుల వ్యవహారశైలి, వారి చుట్టూ వినిపిస్తున్న ఆరోపణలు ప్రజల్లో అనేక సందేహాలకు తావిస్తున్నాయి. ప్రస్తుతం "బాదం పప్పు"గా ప్రాచుర్యం పొందిన ఒక పోలీసు అధికారిపై గతంలో చోటుచేసుకున్న వివాదాస్పద ఘటనలు మళ్లీ చర్చనీయాంశంగా మారుతున్నాయి.

కోవ్వూరులో మొదలైన వివాదాలు

బాదం పప్పు కోవ్వూరులో ఎస్ఐగా పనిచేసిన సమయంలో ఒక లాడ్జిలో జరుగుతున్న పేకాట శిబిరంపై పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా దాడి నిర్వహించారనే ఆరోపణలు అప్పట్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఆ దాడి సమయంలో జూదారుల వద్ద నుంచి భారీ మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నప్పటికీ, దాని నిర్వహణపై అనేక ప్రశ్నలు తలెత్తినట్లు అప్పటి వర్గాలు పేర్కొంటున్నాయి.

ఈ వ్యవహారంపై ఒక ఉన్నతాధికారి షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో, ఆ అధికారిపైనే తప్పుడు ఫిర్యాదులు చేయించి మీడియా ద్వారా ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించారనే విమర్శలు కూడా వినిపించాయి. ఆరోపణల నుంచి బయటపడేందుకు వ్యవస్థనే ఆయుధంగా ఉపయోగించుకున్నారనే అభిప్రాయాలు అప్పట్లో వ్యక్తమయ్యాయి.

**తాడేపల్లిగూడెంలోనూ అదే తరహా ఆరోపణలు**
తాడేపల్లిగూడెంలో విధులు నిర్వహించిన కాలంలో కూడా బాదం పప్పు పనితీరుపై అనేక విమర్శలు వ్యక్తమయ్యాయని సమాచారం. అవినీతి, ప్రైవేటు సెటిల్‌మెంట్లు, అధికార దుర్వినియోగం వంటి అంశాలపై ఒక ఉన్నతాధికారి రెండుసార్లు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ప్రచారం జరిగింది.

అయితే ఆ ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన సమయంలో, కొందరు బ్లాక్‌మెయిల్ విలేఖరులతో కుమ్మక్కై ఒక వివాదాస్పద ఛానల్ ద్వారా ఉన్నతాధికారులపైనే ఆరోపణలు చేసే కథనాలను ప్రసారం చేయించినట్లు విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా డీఎస్పీ కార్యాలయంలో అవినీతి, లంచగొండితనం పెరిగిపోయిందంటూ ప్రసారం చేసిన వార్తలు అప్పట్లో సంచలనంగా మారాయి.

**సెటిల్‌మెంట్ల రాజకీయం?**
ప్రస్తుతం అదే ఛానల్‌కు చెందిన వ్యక్తులతో కలిసి పెద్ద ఎత్తున ప్రైవేటు సెటిల్‌మెంట్లు నిర్వహిస్తూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అధికార హోదాను ఉపయోగించి వివిధ కేసుల్లో జోక్యం చేసుకుని రాజీ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది.

**ముద్దాయిలతో సాన్నిహిత్యం?**
కొన్ని కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తులు, బ్లాక్‌మెయిల్ గ్యాంగ్ సభ్యులతో కలిసి నిర్వహించిన సమావేశాలు, పిక్‌నిక్‌లకు హాజరవడం కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వారితో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ, వారికి ఆర్థిక సహాయం చేసి, అదే కార్యక్రమాల్లో పాల్గొని శాలువాలు కప్పించుకోవడం వంటి ఘటనలు ప్రజల్లో అనేక అనుమానాలకు కారణమవుతున్నాయి.

**సమాధానం చెప్పాల్సిన అవసరం**
ఒక ప్రజా సేవకుడిగా వ్యవహరించే అధికారి చుట్టూ ఇన్ని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో సంబంధిత శాఖలు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆరోపణలు నిజమా? లేక వ్యక్తిగత ద్వేషంతో చేస్తున్న ప్రచారమా? అనే అంశాలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

ప్రజా విశ్వాసాన్ని కాపాడుకోవాలంటే అధికారులపై వస్తున్న ఆరోపణలను నిర్లక్ష్యం చేయకుండా నిష్పాక్షిక విచారణ జరపడం అత్యంత అవసరం. అప్పుడే వాస్తవాలు వెలుగులోకి వచ్చి ప్రజల్లో ఉన్న అనుమానాలకు తెరపడే అవకాశం ఉంటుంది.

**ఎపిసోడ్ -21లో**
**ఫిట్టింగ్ ల మామా జీ... కృష్ణా జీ... కిరి... కిరి...**
**లడ్డు కావాలా సత్తి పండు..**

## సైబర్ నేరగాళ్లు సమాజానికి పరాన్నజీవులు

సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల సంపదను దోచుకునే 'పరాన్నజీవులు' అని, వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉందని సుప్రీంకోర్టు బుధవారం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఒక సైబర్ మోసం కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరిస్తూ న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తనపై వివిధ రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లను కలిపి విచారించాలని కోరుతూ నిందితుడు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఈ అంశంపై సంబంధిత హైకోర్టులను ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది."మీలాంటి వారు పరాన్నజీవులు. అమాయక మదుపరుల నుంచి సొమ్ము వసూలు చేసి వారిని వంచిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల విషయంలో మేము అత్యంత కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది" అని విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఈ తరహా నేరగాళ్లు తమిళనాడు నుంచి జమ్మూకశ్మీర్ వరకు దేశవ్యాప్తంగా అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ధర్మాసనం ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేసింది.

ఇలాంటి నేరస్థులను జైల్లోనే ఉంచడం సామాజిక ప్రయోజనాలకు శ్రేయస్కరమని ధర్మాసనం పేర్కొంది. దేశంలో "డిజిటల్ అరెస్ట్" వంటి స్కామ్‌లతో సహా ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మోసాల ధాటికి వృద్ధులు, సామాన్యులు కోట్ల రూపాయలు మేర నష్టపోతున్నారని, అటువంటి వారిని కట్టడి చేసేందుకు కఠినమైన న్యాయపరమైన వైఖరి అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

## 'ఒప్పందం నచ్చకపోతే మళ్లీ బాంబులేస్తాం'

అమెరికా–ఇరాన్ మధ్య నెలల తరబడి కొనసాగిన ఉద్రిక్తతలకు ముగింపు పలికే ఒప్పందం కుదిరే దశలో ఉన్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఒప్పంద ముసాయిదా తనకు నచ్చకపోతే ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభిస్తామని హెచ్చరించారు. దీంతో ఇప్పటికే సున్నితంగా ఉన్న పశ్చిమాసియా పరిస్థితులపై మరోసారి దృష్టి కేంద్రీకృతమైంది.ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్ సిసితో కలిసి మీడియాతో మాట్లాడిన ట్రంప్.. అమెరికా–ఇరాన్ మధ్య కుదరబోయే ఒప్పందం ఇంకా తుది రూపం దాల్చలేదని చెప్పారు. ప్రస్తుతం అది కేవలం అవగాహన ఒప్పందం మాత్రమేనని పేర్కొన్నారు. "ఆ ఒప్పందం నాకు నచ్చకపోతే మళ్లీ వారిపై కాల్పులు జరుపుతాం. వారి తలలపై బాంబులు వేయడం మొదలుపెడతాం" అంటూ ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రవర్తన సరిగా లేకపోయినా అదే పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరించారు. ట్రంప్ వ్యాఖ్యలు మళ్లీ అంతర్జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించాయి

## భారత్‌పై దాడి జరిగితే అండగా ఉంటాం

భారత్‌పై దాడి జరిగితే అమెరికా సైనిక సహకారం అందిస్తుందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హామీ ఇచ్చారు. జీ7 సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య అధికారికంగా ఎలాంటి రక్షణ ఒప్పందం లేనప్పటికీ, ట్రంప్ బహిరంగంగా ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.బుధవారం ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఇరు దేశాల రక్షణ సంబంధాలపై మీడియా అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. "మా మధ్య అధికారిక ఒప్పందాలేవీ లేవు. అయినప్పటికీ, భారత్‌పై దాడి జరిగితే మేము అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నాం" అని స్పష్టం చేశారు. అనంతరం ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ, "ఆయనపై ఎవరైనా దాడి చేస్తే మేము అండగా ఉంటాం. ఒకవేళ కొత్త నాయకుడు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో నాకు తెలియదు కానీ, మోదీ నాయకత్వంలో భారత్‌కు మా పూర్తి సహకారం ఉంటుంది" అని వ్యాఖ్యానించారు.ఉభయ దేశాల మధ్య సంబంధాలు అసాధారణ స్థాయిలో బలపడ్డాయని ట్రంప్ పేర్కొన్నారు.

వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ఒప్పందం కుదరవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపిస్తూ "చర్చల విషయంలో ఆయన చాలా నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. అత్యంత కఠినంగా వ్యవహరించే నాయకుల్లో ఆయన ఒకరు" అని కొనియాడారు.

ఈ భేటీ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, గత ఏడాది వాషింగ్టన్‌లో జరిగిన సమావేశం తర్వాత ఇరు దేశాల సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోందని అన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం వైట్‌హౌస్‌లో భారత్‌కు అత్యంత సన్నిహిత మిత్రుడు ఉంటాడని ఈ సందర్భంగా ట్రంప్ భరోసా ఇచ్చారు.

### ఇక బ్యాంకుల ఇష్టం చెల్లదు..

## అవసరం లేని పాలసీలు, లోన్లు అంటగట్టొద్దు!

బ్యాంకుకు ఓ పనిమీద వెళ్తే మరో ప్రొడక్ట్‌ను అంటగట్టడం, లోన్ తీసుకోవాలంటే బీమా పాలసీ తప్పనిసరి అని చెప్పడం, మొబైల్ యాప్ తెరిస్తే వరుసగా లోన్ ఆఫర్లు చూపించడం వంటి పద్ధతులకు త్వరలో చెక్ పడనుంది. వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఆర్‌బీఐ కఠిన నిబంధనలను తీసుకొచ్చింది. బ్యాంకులు అనుసరించాల్సిన కొత్త మార్గదర్శకాలు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి.

ఇప్పటి వరకు బ్యాంకింగ్ రంగంలో తరచూ వినిపించిన ఫిర్యాదుల్లో 'మిస్ సెల్లింగ్' ఒకటి. అంటే వినియోగదారుడికి అవసరం లేని ఫైనాన్షియల్ ప్రొడక్ట్‌ను అమ్మడం. సరైన సమాచారం ఇవ్వకుండా ఒప్పించడం. అనుమతి లేకుండానే పాలసీలు లేదా ఇతర సేవలు జత చేయడం వంటి చర్యలు ఇందులోకి వస్తాయి. ఇలాంటి వ్యవహారాలకు తొలిసారి స్పష్టమైన నిర్వచనం ఇచ్చిన ఆర్‌బీఐ వాటిపై కఠిన వైఖరి అవలంబించింది.

కొత్త నిబంధనల ప్రకారం రుణం మంజూరు చేయాలంటే తప్పనిసరిగా బీమా పాలసీ కొనాలని బ్యాంకులు షరతు విధించకూడదు. గృహ రుణం లేదా వ్యక్తిగత రుణం తీసుకునే సమయంలో బీమా అవసరమైతే వినియోగదారుడు తనకు నచ్చిన సంస్థ నుంచి పాలసీ తీసుకునే స్వేచ్ఛ ఉండాలి. బ్యాంకు సూచించిన సంస్థ నుంచే కొనాలంటూ ఒత్తిడి చేయడం నిషేధం.వినియోగదారుడి సమ్మతికి కూడా కొత్త నిర్వచనం తీసుకొచ్చింది ఆర్‌బీఐ. ఒక ఉత్పత్తికి ఇచ్చిన అంగీకారాన్ని మరో ప్రొడక్ట్‌ను వర్తింపచేయకూడదు. రుణం తీసుకున్న వ్యక్తికి అదే ఆధారంగా బీమా, పెట్టుబడి పథకాలు లేదా ఇతర ఆఫర్లను పంపడం కుదరదు. ప్రతి ఉత్పత్తికి విడిగా స్పష్టమైన అనుమతి తీసుకోవాల్సిందే.డిజిటల్ వేదికల్లో బ్యాంకులు అనుసరిస్తున్న పలు పద్ధతులపై కూడా ఆర్‌బీఐ దృష్టి పెట్టింది. కస్టమర్లను మభ్యపెట్టేలా కౌంట్‌డౌన్ టైమర్లు చూపించడం, ముందుగానే టిక్ చేసిన ఆప్షన్స్ ఉంచడం, తిరస్కరించే బటన్‌ను గందరగోళంగా చూపించడం, మూసివేయాలనుకుంటే లోన్ పేజీకి తీసుకెళ్లే పాప్‌అప్‌లు చూపించడం వంటి పద్ధతులను నిషేధించింది.లోన్ దరఖాస్తు సమయంలో వినియోగదారుడికి తెలియకుండా బీమా పాలసీని జత చేయడం, చివరి దశలో అదనపు ఛార్జీలను చూపించడం, అత్యవసర హెచ్చరికలా కనిపించే ప్రకటనలు పంపించడం వంటి చర్యలు కూడా ఇక అనుమతించబోవడం లేదు. బ్యాంకుల తరఫున పనిచేసే డైరెక్ట్ సేలింగ్ ఏజెంట్లు, మార్కెటింగ్ ప్రతినిధులపైనా కొత్త నియంత్రణలు అమల్లోకి రానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల మధ్య మాత్రమే వినియోగదారులను సంప్రదించాలి. అనుమతి లేకుండా ఇంటికి లేదా కార్యాలయానికి వెళ్లకూడదు. తమను బ్యాంకు ఉద్యోగులుగా పరిచయం చేసుకోవడం కూడా నిషేధం.ఈ మార్గదర్శకాల ప్రకారం నిబంధనలు ఉల్లంఘించి వినియోగదారుడికి తప్పుడు ప్రొడక్ట్‌ను విక్రయించినట్లు తేలితే బ్యాంకు వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలి. వినియోగదారుడు ఎదుర్కొన్న నష్టానికి పరిహారం కూడా ఇవ్వాల్సి రావచ్చు.

## గుడివాడ అమర్‌నాథ్ క్షమాపణ చెప్పాలి

- మొదటి పేజి తరువాయి
గుర్తుంచుకుంటే మంచిదని హితవు పలికారు. గుడివాడ అమర్‌నాథ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఇష్యూపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అత్యంత ఘాటుగా స్పందించారు. ఇవి కేవలం ఒక హోంమంత్రిని అన్న మాటలు కావని.. యావత్ మహిళా జాతిని, వారి ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ... ఒక దళిత మహిళ ఉన్నత పదవిలో ఉంటే ఓర్వలేక ఇలా కట్టు, బొట్టును టార్గెట్ చేస్తూ మాట్లాడటం.. వైసీపీ చేస్తున్న విషపూరిత, వికృత రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో వైసీపీ నేతలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# నిత్య యోగా సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







విజయవాడ, పెన్ పవర్, జూన్, 17, సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని.. యోగాతో ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని.. అందువల్ల ప్రతిఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. యోగాంధ్రలో భాగంగా బుధవారం విజయవాడ అర్బన్ పరిధిలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో నిత్యయోగా కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది, రేషన్ డీలర్లు తదితరులతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యోగాసనాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా సాధన అత్యంత అవసరమని పేర్కొన్నారు. యోగా కేవలం ఒక వ్యాయామం మాత్రమే కాకుండా శరీరం, మనసు మధ్య సమతుల్యతను సాధించే సమగ్ర జీవన విధానమన్నారు. నిత్య యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని.. రక్తపోటు, మధుమేహం, ఊబకాయం వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులను నియంత్రించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలను తగ్గించి సానుకూల ఆలోచనలను పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులకు యోగా జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను పెంచగా, ఉద్యోగులకు పనితీరు మెరుగుపడేందుకు దోహదపడుతుందని.. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన,

సంతోషకరమైన జీవితాన్ని గడపవచ్చని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పి.వాణి, సహాయ పౌరసరఫరాల అధికారి వి.శ్రీనివాసులు నాయుడు, ఆయుష్ అధికారి డా. వై.రత్నప్రియదర్శిని, డీఎస్‌డీవో కోటేశ్వరరావు, వీఎంసీ అడిషనల్ కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

# మళ్లీ సందడి చేసిన మత్స్యకారుల వేట ప్రయాణం.






బాపట్ల:(పెన్ పవర్) జూన్ 17: రెండు నెలల సుదీర్ఘ విరామం అనంతరం బాపట్ల జిల్లా తీరప్రాంతాల్లో మత్స్యకారుల జీవనాధారమైన సముద్ర వేట మళ్లీ ప్రారంభమైంది. బాపట్ల, చీరాల, రేపల్లె, నిజాంపట్నం తదితర తీర ప్రాంతాల్లో తెల్లవారుజామునే మత్స్యకార గ్రామాలు సందడిగా మారాయి. సముద్ర తల్లి కరుణతో ఈ ఏడాది మంచి చేపల సంపద లభించాలని కోరుకుంటూ గంగపుత్రులు తమ ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేటకు బయలుదేరారు. నిజాంపట్నం హార్బర్‌లో వేట సీజన్ ప్రారంభం సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో బోట్లకు పూజలు నిర్వహించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ జెండా ఊపి బోట్లను సముద్రంలోకి సాగనంపారు. ఈ సందర్భంగా సుమారు 240 పెద్ద బోట్లు, 600 మర బోట్లు వేట కోసం కడలి బాట పట్టాయి. రెండు నెలల పాటు వేట నిలిచిపోవడంతో ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొన్న మత్స్యకార కుటుంబాల్లో ఇప్పుడు కొత్త ఆశలు చిగురించాయి. బోట్ల యజమానులు, కార్మికులు, చేపల వ్యాపారులు, ఐస్ ఫ్యాక్టరీలు, రవాణా రంగం ఇలా వేలాది మంది జీవనోపాధి సముద్ర వేటపై ఆధారపడి ఉండటంతో వేట ప్రారంభం అందరిలోనూ ఉత్సాహాన్ని నింపింది. "ఈ ఏడాది సముద్రం కరుణించి మంచి చేపల సంపద లభించాలి. అప్పుల బాధలు తొలగి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి" అని మత్స్యకారులు ప్రార్థించారు. కుటుంబ సభ్యులు బోట్లకు కొబ్బరికాయలు కొట్టి, హారతులు ఇచ్చి సాగనంపిన దృశ్యాలు భావోద్వేగాన్ని కలిగించాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా సముద్రం తమ జీవితాల్లో వెలుగులు నింపుతుందనే ఆశతో గంగపుత్రులు కడలి వైపు పయనమయ్యారు. అలలతో పోరాడుతూ జీవించే వారి జీవితాల్లో ఈ వేట సీజన్ కొత్త విజయాలు, సిరిసంపదలు తీసుకురావాలని తీరప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. "కడలి మీదే బతుకు... అలల మీదే ఆశలు... చేపల వేట ప్రారంభంతో గంగపుత్రుల జీవితాల్లో మళ్లీ కొత్త వెలుగుల కోసం ఎదురుచూపులు మొదలయ్యాయి."

# టైమింగ్స్ మార్పుపై విద్యార్థుల ఆందోళన



బాపట్ల:( పెన్ పవర్) జూన్ 17: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో తరగతుల సమయాలను మార్చడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు బుధవారం ఆందోళన చేపట్టారు. గత 30 సంవత్సరాలుగా అమలులో ఉన్న ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉండే తరగతుల సమయాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మార్చడంపై విద్యార్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్త టైమింగ్స్ కారణంగా చదువుకు అవసరమైన అదనపు సమయం దొరకదని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతాయని వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పాత సమయాలనే కొనసాగించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ, యాజమాన్యం తమ అభ్యర్థనను తిరస్కరించిందని విద్యార్థులు ఆరోపించారు. దీంతో విద్యార్థులంతా ఏకమై తరగతులను బహిష్కరించి కళాశాల వెలుపల నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి తమ డిమాండ్లకు మద్దతుగా నిరాహార దీక్ష చేపట్టారు. "పాత టైమింగ్స్ యథావిధిగా కొనసాగించాలి", "విద్యార్థుల అభిప్రాయాలను గౌరవించాలి" అంటూ నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళనతో కళాశాల పరిసర ప్రాంతాల్లో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విద్యార్థుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని యాజమాన్యం వెంటనే స్పందించి, తరగతుల సమయాలపై పునరాలోచన చేయాలని ఆందోళనకారులు కోరారు.

విద్యార్థుల డిమాండ్:

"గత మూడు దశాబ్దాలుగా అమలులో ఉన్న కాలేజీ టైమింగ్స్‌ను యథాతథంగా కొనసాగించి, విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి."

# పట్టణంలో పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ యం.హాసిని




బాపట్ల:( పెన్ పవర్) జూన్17 బాపట్ల మునిసిపల్ కమిషనర్ యం.హాసిని బుధవారం ఉదయం పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించారు. మొదటగా కర్లపాలెం రోడ్డు మధ్యనున్న డివైడర్లలో పెరిగిన కలుపు మొక్కల తొలగింపు పనులను పరిశీలించి, డివైడర్లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, అందంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జగన్నాథపురం మెయిన్ రోడ్డులోని శ్రీనివాస మహల్ సమీపంలో జరుగుతున్న గృహాల నుండి చెత్త వ్యర్థాల వేరు చేసే (సెగ్రిగేషన్) ప్రక్రియను, పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ విధానంలో నిర్వహించాలని, పట్టణ పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పారిశుధ్య విభాగ అధికారులకు సూచించారు. తదుపరి మునిసిపల్ పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను పరిశీలించి పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

# పెన్ పవర్ సెంట్రల్ ఆంధ్ర

కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# సబ్సిడీపై బీపీటీ వరి విత్తనాల పంపిణీ



గూడూరు,పెన్ పవర్ జూన్ 17: గూడూరు మండలం రామన్నపేట గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు పిఎసిఎస్ చైర్మన్ మురాల దనేష్ మరియు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ దీపిక ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై బీపీటీ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖరీఫ్ సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు 25 కిలోల బీపీటీ వరి విత్తనాల సంచిని రూ. 825 సబ్సిడీ ధరకు అందించినట్లు పేర్కొన్నారు. మార్కెట్ ధరతో పోలిస్తే తక్కువ ధరకు నాణ్యమైన విత్తనాలు అందడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ ప్రతినిధులు సూచించారు. నకిలీ విత్తనాలకు దూరంగా ఉండి, ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలనే సాగులో ఉపయోగించాలని రైతులకు అవగాహన కల్పించారు. సకాలంలో విత్తనాల పంపిణీ జరగడం వల్ల సాగు పనులు వేగవంతమవుతాయని, మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలను అందించడంలో సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని చైర్మన్ పేర్కొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ




పెడన,పెన్‌పవర్,జూన్ 17పెడన మండలంలోని కాకర్లమూడి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామమాజీ సర్పంచ్ పరసా లక్ష్మీ కామేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రితో కూడిన కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యాభ్యాసంలో మరింత ప్రోత్సాహం పొందేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయని సర్పంచ్‌తెలిపారు. విద్యఅనేదిప్రతివిద్యార్థిహక్కుఅని, గ్రామంలోని పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పాఠశాలఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాపట్ల ఏరియా వైద్యశాలలో రోగుల పట్ల వైద్యుల దురుసు ప్రవర్తన.



బాపట్ల:( పెన్ పవర్) జూన్ 17 బాపట్ల వైద్యో నారాయణో హరిః" అంటేవైద్యుడే సాక్షాత్తు ఆ శ్రీమహావిష్ణువు (నారాయణుడు) అని అర్థం. ఒక మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు, వైద్యుడు తన చికిత్స ద్వారా పునర్జన్మను ఇస్తాడు. సృష్టిని రక్షించే బాధ్యత విష్ణుమూర్తిది కాబట్టి, ప్రాణాలను కాపాడేది వైద్యుడిని నారాయణుడితో పోల్చారు అయితే కొంతమంది వైద్యులు మాత్రం ఆ పదాలకే కళంకం తెప్పిస్తున్నారు బాపట్ల స్థానిక ఏరియా వైద్యశాలలో రోగులకు సేవలు అందించాల్సిన కొందరు వైద్యులు, సిబ్బంది తమ పరిధి దాటి ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులు, వృద్ధులు, మహిళల పట్ల కొందరు వైద్యులు తీవ్ర దురుసుగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల ఆవేదన వృద్ధులు, మహిళల పట్ల నిర్లక్ష్యం అనారోగ్యంతో, నీరసంతో వచ్చే వృద్ధులు కనీస సమాచారం అడిగినా కొందరు వైద్యులు కసురుకుంటున్నారు. గర్భిణులు, మహిళల పట్ల కూడా అసభ్యంగా, కఠినంగా మాట్లాడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులే తమపై అకారణంగా ఆగ్రహం వ్యక్తం చేయడం, గద్దించడం వంటి చర్యలకు పాల్పడుతుండటంతో రోగులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది రెక్కాడితే గానీ డొక్కాడని పేదలే. అలాంటి వారి పట్ల మానవత్వంతో ప్రవర్తించాల్సింది పోయి, కొందరు వైద్యులు అహంకారంతో వ్యవహరిస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, రోగులను మానసిక క్షోభకు గురిచేస్తున్న సదరు వైద్యులపై తక్షణమే విచారణ జరపాలి. బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.?వైద్యం అందక ఒకవైపు, ఉన్న సిబ్బంది వేధింపులతో మరోవైపు రోగులు నరకం చూస్తున్నారని, ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రి తీరును మార్చాలని బాపట్ల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రైతు బజార్ లోపల వ్యాపారం లేదు....రోడ్లపై వ్యాపారం.




బాపట్ల:(పెన్ పవర్) జూన్ 17 బాపట్ల పట్టణంలో రోడ్లపై వ్యాపారం దీనివలన ట్రాఫిక్ సమస్యలు, రహదారి ఆక్రమణలు, ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రైతు బజార్ నిర్మాణం వెనుక ఉన్న అసలు ఉద్దేశం రైతులకు సరైన వేదిక కల్పించడం, వినియోగదారులకు సౌకర్యవంతమైన కొనుగోలు అవకాశం కల్పించడం. కానీ నేడు పరిస్థితి చూస్తే రైతు బజార్ ఖాళీగా ఉండగా, వ్యాపారం మాత్రం రోడ్డుపైనే కొనసాగుతోంది.స్థానిక ఎమ్మెల్యే రైతు బజార్ ప్రారంభోత్సవాన్ని విజయంగా చెప్పుకుంటే, దాని వినియోగం ఎందుకు జరగడం లేదనే విషయాన్ని కూడా నమీక్షించాలి. ప్రారంభోత్సవాలు, సంబరాలు మాత్రమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవడం అవసరం.రెండుసంవత్సరాల తర్వాత కూడాఫలితంశూన్యంగాఉండటంబాధాకరం. ఈఅంశాన్ని కూడా మీ విజయోత్సవాల్లో చర్చకు తీసుకురావాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

# గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యలపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు మహిళా నాయకులు

గుంటూరు, పెన్ పవర్, జూన్, 17, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్టీఆర్, పల్నాడు జిల్లాలకు చెందిన మహిళా నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ కి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో, హోంమంత్రి అనిత ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఒక మహిళా ప్రజాప్రతినిధి గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో విమర్శలు విధానాలు, నిర్ణయాలకే పరిమితం కావాలని, మహిళల వ్యక్తిత్వం, రూపురేఖలు లేదా వ్యక్తిగత అంశాలను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం సమాజానికి తప్పుడు సందేశాలు పంపుతుందని తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత వ్యక్తిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పేలా చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్‌ను కోరినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ స్పందిస్తూ, మహిళల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుందని,



అందిన ఫిర్యాదును పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలపై ఆందోళన ప్రభుత్వం దృష్టికి కొండిశెట్టి సురేష్ బాబు

విజయవాడ, పెన్ పవర్, జూన్, 17, 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, గ్రామీణ వైద్యుల సమస్యలను మంత్రివర్గ సమావేశాల్లో చర్చించాలని జాతీయ గ్రామీణ వైద్యుల సంఘాల సమైక్య అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిలిచిపోయిన శిక్షణ తరగతులను పునరుద్ధరిస్తామని, గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, అధికారులకు పదే పదే వినతి పత్రాలు అందించినప్పటికీ, కనీసం భేటీకి అవకాశం కూడా ఇవ్వకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కానీ, మంత్రివర్గ భేటీల్లో కానీ గ్రామీణ వైద్యుల అంశంపై కనీసం చర్చ జరగకపోవడం ప్రభుత్వానికి గ్రామీణ వైద్యుల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం విజయవాడ ధర్నా చౌక్ వద్ద రెండు రోజుల మౌన దీక్ష, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి, అదనపు కార్యదర్శి మరియు రాష్ట్ర గవర్నర్ వంటి ఉన్నత స్థాయి వ్యక్తులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం శూన్యమని ఆయన పేర్కొన్నారు.జనవాణి కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీకి వెయ్యి రోజులు దగ్గరవుతున్నా, నేటికీ ఆచరణలోకి రాలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కూడా ఇదే తరహాలో హామీ ఇచ్చి మోసం చేసిందని, ఇప్పుడున్న ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తుందని సురేష్ బాబు హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కూటమి గెలుపు కోసం గ్రామీణ వైద్యులు కష్టపడ్డారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదని ఆయన అన్నారు. గ్రామీణ వైద్యులందరూ తమ సమస్యల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న ఈ నిర్లక్ష్య వైఖరిని గమనిస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి శాశ్వత పరిష్కారం చూపకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తూ,





ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం విస్మరించడం సరికాదని ఆయన అన్నారు. శిక్షణ లేకపోవడం వల్ల తాము వృత్తిపరంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని, తమకు చట్టబద్ధమైన గుర్తింపు మరియు శిక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సురేష్ బాబు స్పష్టం చేశారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే మమ్మల్ని గుర్తుంచుకోవడం కాకుండా, అధికారంలోకి వచ్చాక తమ కష్టాలను కూడా పట్టించుకోవాలని కోరారు.ప్రజా క్షేత్రంలో వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల విజ్ఞప్తిని ప్రభుత్వం గౌరవించాలని, తక్షణం మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని చేర్చి, శిక్షణ తరగతుల పునరుద్ధరణకు అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో సమస్యలను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రకటన ద్వారా తమ గోడును ప్రభుత్వ పెద్దలకు చేరుస్తామని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

# విషనాగు వైసీపీ నుంచి ప్రజల్ని, రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత పసుపు సైన్యానిదే : ప్రత్తిపాటి

## రెండేళ్ల అభివృద్ధి -- సంక్షేమ విజయోత్సవం, నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులకు ప్రత్తిపాటి కీలక సూచనలు.

చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 17: చిలకలూరిపేట : పార్టీ తమకు ఏమిచ్చిందనే భావన వీడి.. తెలుగుదేశం సైనికులుగా తాము ప్రజలకోసం, రాష్ట్రం కోసం పనిచేస్తున్నామనే వాస్తవాన్ని శ్రేణులు గ్రహించాలని, భారత సైనికులు దేశ రక్షణ కోసం పనేస్తుంటే, విషనాగు వైసీపీ బారిన పడకుండా ప్రజల్ని, రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత పసుపు సైన్యంపైనే ఉందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. టీడీపీ శ్రేణులు సమర్థవంతమైన పనితీరు, నిస్వార్థ సేవా కార్యక్రమాలతో అధినాయకత్వం దృష్టిలో పడితే, పదవులు, గుర్తింపు వాటంతట అవే లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ విజయోత్సవ సభ, నియోజకవర్గస్థాయి టీడీపీ విస్తృత సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి, పార్టీ శ్రేణుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

ముఖ్యమంత్రి నివేదికలో నియోజకవర్గం రాష్ట్రంలోనే 2వ స్థానంలో నిలిచింది.

రాష్ట్రంలో చంద్రబాబు, నియోజకవర్గాల్లో టీడీపీ నాయకత్వం బలంగా ఉంటేనే పార్టీ విజయం, శాశ్వత అధికారం సాధ్యమవుతుందని ప్రత్తిపాటి సూచించారు. పార్టీ గుట్టుమట్లు రట్టు చేయడం ఎవరికీ మంచిదికాదని, ముఖ్యంగా కొందరు నాయకులు చేసే బహిరంగ వ్యాఖ్యలతో పార్టీకి నష్టం జరుగుతోందని స్పష్టం చేశారు. బడ్డీకొట్లు, టీ కొట్ల వద్ద చేసే అసందర్భ, అనాలోచిత వ్యాఖ్యలు, పోసుకోలు కబుర్లతో అందరూ నష్టపోవాల్సి వస్తుందన్నారు. 175 నియోజకవర్గాల్లో చిలకలూరిపేట ఉత్తమ పనితీరుతో రాష్ట్రంలోనే 2వ స్థానంలో నిలిచిందని, ముఖ్యమంత్రి అందించిన సీల్డ్ కవర్ నివేదికే అందుకు రుజువని, పార్టీ శ్రేణులు పట్టుదలతో కనబరిచిన పనితీరుతోనే ఈ ఘనత సాధించినట్టు ఎమ్మెల్యే చెప్పారు. సామాజిక పింఛన్ల పంపిణీ, రోడ్లు, డ్రైన్లు, ఇళ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కొన్ని పనులు సకాలంలో పూర్తికావడం లేదని ఈ నిజాన్ని పార్టీ శ్రేణులు గ్రహించాలన్నారు. సీఎంఆర్ ఎఫ్ సాయం పంపిణీలోనూ ఉదారంగా వ్యవహరిస్తున్నామని, పార్టీలకు అతీతంగా ప్రజల ఆరోగ్యానికి తొలిప్రాధాన్యత ఇస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

రెండేళ్ల ప్రగతి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తేనే పార్టీ ప్రతిష్ఠ పెరుగుతుంది

కుటుంబ సాధికార సారథులు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్.. యూనిట్ ఇన్ ఛార్జులు సమన్వయంతో నిత్యం ప్రజల్లో ఉండాలని, పార్టీ ఆదేశాల ప్రకారం రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమంతో పాటు కూటమిప్రభుత్వం సాధించిన పెట్టుబడులు, వచ్చిన పరిశ్రమలపై



పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ప్రత్తిపాటి సూచించారు. చేసిన మంచిని, అభివృద్ధిని ప్రజలు గుర్తిస్తేనే పార్టీ విజయాల శాతం పెరుగుతుందన్నారు. ప్రజల మధ్య ఉంటూ, ప్రభుత్వ.. పార్టీ ప్రతిష్ఠ పెంచేవారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు, గౌరవం తప్పకుండా లభిస్తాయని ప్రత్తిపాటి తెలిపారు. ఓటర్ల సమగ్ర సర్వేలో భాగంగా జరుగుతున్నఇంటింటిసర్వే, బీఎల్ఓల పనితీరుపై గ్రామ, మండలనాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సర్వేలో బీఎల్ఓలు చేసే తప్పుల్ని సకాలంలో గుర్తిస్తేనే పార్టీ ఓటు బ్యాంకు పటిష్టంగా ఉంటుందన్నారు. 25 నుంచి ప్రారంభమయ్యే 'టీడీపీ ఇంటింటి ప్రచారం' కార్యక్రమాన్ని పార్టీశ్రేణులు పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ఇనగంటి జగదీష్, బత్తినేని శ్రీనివాసరావు, మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, అమరా రమాదేవి, బేరింగ్ మౌలాలి, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటేశ్వరరావు, ముల్లా కరిముల్లా, ఖుమీర్, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెడన ప్రగతికి రూ.1,176 కోట్ల బాట





పెడన, పెన్ పవర్, జూన్ 17 పెడన నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాగిత కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, తాగునీటి సదుపాయాలు, రహదారుల నిర్మాణం, వ్యవసాయ రంగ బలోపేతం వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.పెడన నియోజకవర్గంలో గత రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడిస్తూ, మొత్తం రూ.1,176.57 కోట్ల విలువైన పనులకు ఆమోదం లభించి, వాటిలో అనేక పనులు పూర్తయ్యాయని, మరికొన్ని వివిధ దశల్లో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 89,582 మంది లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష ప్రయోజనాలు అందించామని ఎమ్మెల్యే తెలిపారు. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళా సంక్షేమ పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, విద్యార్థులకు విద్యా సహాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి పలు రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.పెడన పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కొత్త పైప్‌లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి, కాలువల మరమ్మతులు,

డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, విద్యుత్ సరఫరా మెరుగుదల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు వివరించారు. వ్యవసాయ రంగానికి అవసరమైన సాగునీటి సదుపాయాల మెరుగుదలతో పాటు రైతులకు సబ్సిడీ పథకాలు సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# 18న తూర్పులో రెండేళ్ల సుపరిపాలన ఉత్సవాలు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు, పెన్ పవర్, జూన్, 17, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కేవలం రెండేళ్ల కాలంలోనే రాష్ట్రంలో సువర్ణపాలన తీసుకొచ్చామని చెప్పడానికి గర్వపడుతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక హైవే రోడ్డులోని సత్యసాయి నగర్ గ్రౌండ్ వద్ద ఈ నెల 18వ తేదీన ఉత్సవాల ఏర్పాట్లను మంగళవారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, బడుగు, బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వంతోనే న్యాయం జరిగిందని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధిని సమాన స్థాయిలో అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని స్పష్టం చేశారు. రెండేళ్ల కాలంలో గుంటూరు జిల్లాలో సాధించిన విజయాలు ప్రజల జీవనోపాధులు పెరుగుదలకు తీసుకున్న చర్యలు వంటి అంశాలపై స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత వైసీపీ పాలనలో రాజధాని ప్రాంతం లేకుండా, తాము అమరావతి రాజధాని నిర్మాణానికి చట్టబద్ధత తీసుకొచ్చామని స్పష్టం చేశారు. అమరావతి ప్రగతి, పోలవరం ఖ్యాతి, సూపర్ సిక్స్ సూపర్ హిట్, సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్యం, విద్య వంటి అన్ని అంశాలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఇదే స్ఫూర్తితో రానున్న మూడేళ్లలో అద్భుతమైన పాలన అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని మంత్రులు, పార్టీ నాయకులు హాజరుకానున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జోన్-2 రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి. తిమ్మప్ప


విజయవాడ, పెన్ పవర్, జూన్, 17, సమాచార పౌర సంబంధాల శాఖ జోన్-2, విజయవాడ ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా (రీజినల్ జాయింట్ డైరెక్టర్) పి. తిమ్మప్ప బుధవారం అధికారికంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని కమిషనరేట్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిమ్మప్ప మాట్లాడుతూ... సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, తోటి అధికారులు, కార్యాలయ సిబ్బంది, జోన్ - 2 పరిధిలోని డి.ఐ.పి.ఆర్.ఓ లు , డిప్యూటీ డైరెక్టర్లు, డీఈ లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, ఏఈ లు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారుల (డీఐపీఆర్వోలు) , పిఆర్వోలు , ఇంజనీరింగ్ సిబ్బంది సహకారం, సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మీడియా సమన్వయంతో ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరేలా సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాల ప్రచారాన్ని మరింత సమర్థవంతంగా, ప్రజలకు చేరువయ్యేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని పి. తిమ్మప్ప తెలియజేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జర్నలిజం లో పీజీ పూర్తి చేసి ఏపీ పబ్లిక్ సర్వీసు కమిషన్ ద్వారా 1996 లో సమాచార శాఖ పిఆర్వో గా చేరిన తరువాత 30 సంవత్సరాల సర్వీసులో అనంతపురం, కడప, కర్నూలు, తిరుపతి, తిరుమల, చిత్తూరు, హైదరాబాద్ సెక్రటేరియట్ లో పనిచేసారు. సమాచార శాఖ మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి ఓఎస్డీ గా, సమాచార శాఖ కమిషనరేట్, కాకినాడ ఐ అండ్ పీ ఆర్ డీడీ గా పలు



హోదాల్లో పనిచేయడంతోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి ఉత్తమ అధికారిగా, 15 సార్లు ఉత్తమ అధికారిగా వివిధ కలెక్టర్ల నుంచి అవార్డులు పొంది, ఇటీవల జేడీ గా ప్రభుత్వ ఉత్తర్వులతో పదోన్నతి, పోస్టింగ్ ఆర్డర్స్ తో ఆర్ జె డి జోన్ -2 గా ఉమ్మడి కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని 8 జిల్లాలకు సమాచార శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ అధికారులతో, సిబ్బందితో సమావేశమై, ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న పనులు, శాఖా పరమైన ప్రాధాన్యత అంశాలపై సమీక్ష నిర్వహించి, సమన్వయంతో పనిచేసి శాఖ పనితీరును మరింత మెరుగుపర్చాలని పి. తిమ్మప్ప సూచించారు.

# ఆర్డీ యంఏ మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని

ప్రాంతీయ మున్సిపల్ పరిపాలన ఉప సంచాలకులు ( ఆర్ డి ఎం ఏ ), గుంటూరు, ఎస్. హరికృష్ణ ను బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఎం హాసిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన హాసినికి ఆర్డీఎంఏ హరికృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు మున్సిపల్ పరిపాలనను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో పారిశుధ్య ప్రమాణాలను ఉన్నత స్థాయిలో నిర్వహించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, ప్రజలకు నాణ్యమైన పౌర సేవలను సకాలంలో అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రజాకేంద్రీకృత పాలన, పరిపాలనా సామర్థ్య పెంపు మరియు పట్టణ అభివృద్ధి లక్ష్యాల సాధనకు సంబంధించిన అంశాలపై



చర్చ జరిగింది.

# కార్గో ఎయిర్‌పోర్ట్ కోసం భూములు ఇస్తున్నామన్నది తప్పుడు ప్రచారం : భేతాళపురం బాధిత రైతులు

శ్రీకాకుళం పెన్ పవర్,జూన్ 17 భేతాళపురం గ్రామంలో రెండు రోజుల క్రితం కొన్ని వార్తపత్రికల్లో వచ్చినటువంటి సమాచారం ప్రకారం ఉద్దానం కార్గో ఎయిర్‌పోర్ట్ కోసం భూములు ఇవ్వడానికి భేతాళపురం గ్రామ రైతులు ముందుకు వచ్చారనేది పూర్తి స్థాయిలో అవాస్తవం అని బాధిత రైతులు, గ్రామస్తులు తెలియజేసారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని, భూములు ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. గత 20 నెలలుగా పచ్చని మా ఉద్దాన భూముల్లో కార్గో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టారాదని అనేక విధాలుగా నిరసనలు తెలియజేస్తూనే ఉన్నామన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ కి, స్థానిక శాసన సభ్యురాలు శిరీష కి, కేంద్రపౌర విమానయన శేఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు కూడా తమ వైఖరిని స్పష్టంగా తెలియజేశామన్నారు. వంశపారంపర్యంగా వస్తున్నటివంటి తమ భూములు నిత్యం ఆదాయం ఇచ్చే కొబ్బరి, జీడి, మామిడి, పనస, మునగ, మామిడి అలాగే మూడు పంటలు పండే పొలాలు ముఖ్యంగా కూరగాయలు, ఆకుకూరలు పండించే బంగారు భూములుని కార్గో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం తీసుకోని కార్పొరేట్ కంపెనీలకు కట్టపెట్టవద్దని, భూమునే నమ్ముకున్న రైతుల పొట్ట కొట్టవద్దని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికీ విన్నవించుకున్నారు.

# బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద విద్యార్థుల ఆందోళన

**కొత్త టైమింగ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్**
**విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)**
**సంపూర్ణ మద్దతు తెలియజేసినది, విద్యార్థుల న్యాయమైన సమస్యలును పరిష్కరించాలని కోరారు**
**ఆందోళన సమయంలో బాపట్ల సీఐ వచ్చి విద్యార్థులతో,ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడటంతో**
**యాజమాన్యంతో చర్చలు జరపడం కోసం విద్యార్థులు వెళ్ళటం జరిగినది, చర్చలలో విద్యార్థులు**
**మాత్రం పాత సమయాన్ని కొనసాగించాలని డిమాండ్ చేయటం జరిగింది,**
**యాజమాన్యం రెండు రోజులు సమయం కావాలని కోరడం జరిగినది**




బాపట్ల:( పెన్ పవర్) జూన్17 ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగాఉదయం 9:00 నుంచి సాయంత్రం 4:30 వరకు సమయం వద్దన్న విద్యార్థులు, పాత విధానమైన ఉదయం 7:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు కొనసాగించాలని విజ్ఞప్తి కళాశాల ప్రధాన గేట్ వద్ద ధర్నా, ర్యాలీ నిర్వహణ విద్యార్థుల నినాదాలతో కళాశాల పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం కళాశాల యాజమాన్యం స్పందించాలని విద్యార్థుల డిమాండ్ చేశారు, టైమింగ్స్ మార్పుతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థులు. సమయం మార్చడం వల్ల విద్యార్థుల క్లబ్బులు ఆవాజ్, సి సి ఏ,ఎన్ సి సి,ఐ ఎన్ సి, వాటిపై దృష్టి పెట్టటానికి టైం సరిపోదని విద్యార్థులు వాపోయారు, అలాగే విద్యార్థులు ఎక్కువమంది హాస్టల్లో రూముల్లో ఉండటం వల్ల ఉదయాన్నే టిఫిన్,లంచ్ ఒకేసారి ఏర్పాటు చేసుకోవాలంటే ఇబ్బందులు వస్తాయని విద్యార్థులు వాపోయారు. ఆందోళన సమయంలోనే యాజమాన్యం విద్యార్థులను బెదిరించటం కోసం ప్రయత్నం చేసింది, విద్యార్థులు వెనక తగ్గకుండా తమ న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం నిలబడటం జరిగినది.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు టి కృష్ణమోహన్, కే శరత్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుంచి విద్యార్థులకు ఇంజనీరింగ్ కాలేజీ వాళ్లు ఉదయం7'30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తూ ఉండేవారు, యాజమాన్యం అడ్మిషన్ సమయంలో కూడా ఒక టైం చెప్పి ఇప్పుడు టైం మార్చటం తప్పని అన్నారు ,

నిబంధన ల ప్రకారం ప్రతి కాలేజీలో విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసి ,కాలేజీ తీసుకొచ్చే మార్పులపై చర్చించాలని నిబంధన ఉన్న కానీ యాజమాన్యం విద్యార్థులతో మాట్లాడకుండా నిరంకుశంగా టైము మార్చటం దారుణమని అన్నారు, ఈ సమస్యపై గత పది రోజులు నుంచి విద్యార్థులు అడుగుతుంటే బెదిరింపు దోరణాలు మంచి పద్ధతి కాదని అన్నారు, అలాగే ప్రిన్సిపాల్ కూడా విద్యార్థులు ను తిట్టడం, అసభ్యకరంగా మాట్లాడటం జరుగుతుంది ,కావున కాలేజీ యాజమాన్యం ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు, ముఖ్యంగా విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తూ పాత టైమింగ్స్ కొనసాగే వరకు విద్యార్థులు చేసే ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. అలాగే విద్యార్థులు చేస్తున్న ఆందోళన పై సమస్యలపై జిల్లా యంత్రాంగం కూడా దృష్టి పెట్టి సమస్య పరిష్కారం చేయాలని కోరారు.

# జాతీయ మీడియా సదస్సులో పాల్గొన్న బాపట్ల డిపిఆర్‌వో పి. వెంకటరమణ



బాపట్ల:( పెన్ పవర్) జూన్ 17 న్యూఢిల్లీలోని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ లో నిర్వహించిన కాన్ఫరెన్స్ ఫర్ మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్స్ సదస్సుకు బాపట్ల జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి పి. వెంకటరమణ హాజరయ్యారు. జూన్ 12న నిర్వహించిన ఈ జాతీయ స్థాయి సదస్సులో ఎన్నికల నిర్వహణలో మీడియా పాత్ర, సమాచార ప్రసారం, ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, సోషల్ మీడియా వినియోగం, తప్పుడు ప్రచారాల నియంత్రణ తదితర అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మీడియా, కమ్యూనికేషన్ అధికారులతో కలిసి పి. వెంకటరమణ సదస్సులో పాల్గొని ఎన్నికల సమాచార వ్యవస్థకు సంబంధించిన తాజా విధానాలు, ఉత్తమ పద్ధతులపై అవగాహన పొందారు. సదస్సు ముగిసిన అనంతరం ఆయన జూన్ 15న తిరిగి బాపట్ల జిల్లాకు చేరుకుని తన విధుల్లో హాజరయ్యారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ సదస్సులో పాల్గొనడం ద్వారా ఎన్నికల సమాచార ప్రచార వ్యవస్థలో నూతన అంశాలపై అవగాహన పెంపొందించుకుని, వాటిని జిల్లాలో అమలు చేసేందుకు అవసరమైన అనుభవాన్ని సొంతం చేసుకున్నట్లు తెలిపారు.

# శ్రీనివాసుని మాయలో మాయం అవుతున్న పిల్లకోటయ్య దిబ్బ

**మూడు ఎకరాలలో మట్టితో జేబులు నింపుకుంటున్న శ్రీనివాసుని లీలలో మహేశుని మాయ**
**చెర్లోపాలెం పంచాయితీ లో ధ్యాన మందిరం ఎదురుగా వందల ట్రాక్టర్ లతో**
**చెల్లా చెదురుగా మారిన తారు రహదారి**
**ఈయన మట్టి తోలకాలకు రహదారులు ఛిద్రం.**

బాపట్ల:( పెన్ పవర్) జూన్17 బాపట్ల మనం నేటి తరానికి చరిత్ర పుటల్లోనిప్రాంతాల గురించి చెప్పటం తో మన ప్రాంతం గొప్పతనం అర్థం అవుతుంది. అలాంటి ప్రాంతం కూడా ఉందా అని నేటి తరం లో ఆలోచన రేకెత్తుతుంది. కానీ నేడు భూ బకాసురుల చేతలతో చరిత్ర లోని ప్రాంతాలను కూడా చెప్పటానికి అవకాశం లేకుండా పోతుంది. ఎవరైనా భూమాత ఉంటే మనం ఉన్నాం అనేది ప్రతి ఒక్కరికి తెలిసిన అంశం. అంతే కాదు అన్నం తినాలి అన్నా భూమాత వల్లే సాధ్యం అవుతుంది అనేది జగమెరిగిన సత్యం. అలాంటి చరిత్ర లో ఒక ప్రాంతం అయిన మూడు ఎకరాల పిల్ల కోటయ్య దిబ్బపై సుమారుగా నెల నుండి భూ బకాసురుడు కన్ను వేసాడు. దిబ్బ చూసే లోపే మాయం అవుతుంది అనేది అక్కడ జరుగుతున్న సంఘటనలు చెబుతున్నాయి.నిత్యం ప్రజలు తక్కువగా తిరిగే ప్రదేశం ఎంచుకొని ఎవరికి తెలియదు అనే విధంగా సదరు భూ బకాసురుడు భూమిని త్రవ్వి ట్రాక్టర్ లతో తాను ఒప్పుకున్న ప్రదేశాలకు తొలుతున్నాడు. ఇలా జరుగుతున్న ఎవరైనా ప్రశ్నిస్తే నేను అధికార పార్టీ. శాసన సభ్యుడు కి నేనంటే అభిమానం. ఎవ్వరూ ఏమి చేయలేరు అని డాంబి కాలు పలుకుతున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎక్కడ బ్రోకర్ పనులు ఉంటే అక్కడే శ్రీనివాసుని పేరు ఉంటుంది అనేది ప్రతి ఒక్కరికి అర్థం అయిన విషయం. ఎప్పటి నుండో సదరు బ్రోకర్ చరిత్ర అంటే నమ్మిన వారిని మోసం చేయటమే అని బాధితులు చెబుతున్నారు. దీనికి కారణం ఇప్పటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి శ్రీనివాసుని లీలకు మట్టి తీసే పొలం యజమానులు బలి అయ్యారు అనేది ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. ఏది చేసినా నేనే అంటూ టీ దుకాణాల వద్ద, ప్రజలు ఎక్కువగా ఉండే చోట పెత్తనం చేలాయిస్తున్నాడు అనేది కొందరి మాట.గొప్ప చెప్పటం తన నైజం. డబ్బులు దోచుకోవడం తన ప్రవృత్తి గా మారింది అని బాధితులు కూడా అంటున్నారు.

ప్రజా సేవలో ప్రజల కోసం అబివృద్ధి కి పాటు పడే వ్యక్తి అయిన శాసన సభ్యునికి ఆయన ప్రమేయం లేకుండా చెడ్డ పేరు తీస్తున్నాడు శ్రీనివాసుడు అని విశ్లేషకులు చెబుతున్నారు.ఇలాంటి బ్రోకర్ బాబాలకు చెక్ పెడితే రహదారులు కూడా ఛిద్రం కాకుండా ప్రజలు నిత్యం తిరగడానికి అనువుగా ఉంటుంది అని ప్రతి ఒక్కరి ఆలోచన.పిట్టలవాని పాలెం, కర్లపాలెం మండలాల్లో ఇతని గొప్పలకు పెద్దల పేర్లు కూడా చిత్తు అవుతున్నాయి.కాబట్టి ఇలాంటి వ్యక్తులను దగ్గరకు రాకుండా చేయాలి అని బాధితులు అంటున్నారు.

# చివరి భూములకు సాగునీరు ఆనందంలో రైతులు







బాపట్ల:( పెన్ పవర్) జూన్17 బాపట్ల జల ధార జల హారతి కార్యక్రమంతో రైతుల మోమున ఆనందం వెల్లి విరుస్తుంది. రైతుల సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం వందరోజుల ప్రణాళికలను రూపొందించింది. వర్షం నీటిని ఒడిసి పట్టేందుకు సంకల్పించింది. అడుగంటిన భూగర్భ జలాలు పెంచాలని రూప కల్పన చేసింది. చెరువులు, కాల్వల పునరుద్ధరణతో అడుగంటిన భూగర్భ జల మట్టాన్ని పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆ దిశగా అడుగులు ముందుకు వేయడంతో రైతుల్లో ఉత్సాహం నింపుతోంది. పూడిపోయిన పంట కాల్వలను పునరుద్ధరించేందుకు చర్యలు ప్రారంభించింది. ఇప్పటివరకు చుక్క నీరు అందని పొలాలకు పంట కాల్వల ద్వారా సమృద్ధిగా నీరు చేరనుంది.

కాల్వల్లో పూడికతీత

కారంచేడు మండలంలో పూడి పోయిన పంట కాల్వలు పునర్జీవం పోసుకుంటున్నాయి. జలధార జలహారతి కార్యక్రమం కింద కారంచేడుమండలం నాయుడువారిపాలెం గ్రామాన్ని ప్రభుత్వం ఎంపిక చేసింది. ఆ ప్రాంతంలోని పంట కాల్వను వినియోగంలోకి తీసుకురావాలని నిశ్చయించింది. తక్షణమే సాగునీటి సంఘాలకు అ బాధ్యతను అప్పగించింది. గ్రామంలోని రైతులంతా కలిసి 1,500 మీటర్ల పొడవున, ఒక మీటర్ వెడల్పు, ఒకటిన్నర మీటర్ల లోతున కాల్వ తవ్వకాల పనులు చేపట్టారు. పూడిపోయిన కాల్వలో మట్టి, చిల్లచెట్లు చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు. తూముల వద్ద మేట వేసిన మట్టిని తొలగించే ప్రక్రియ చేపడుతున్నారు.

జలం భద్రం

పంట కాల్వలో పూడికతీత పనులను గ్రామస్తులు చేపట్టారు. సామాజిక పంట కాల్వ పునరుద్ధరణ పనుల నేపథ్యంలో 32 మంది రైతులు ముందుకు వచ్చారు. వర్షాలు కురిసే లోగా పనులు పూర్తిచేసే సంకల్పంతో శరవేగంగా జరుగుతున్నాయి. ఇక వర్షాలు వస్తే ఆ ప్రాంతంలో కురిసిన వర్షం నీరంతా ఆ కాల్వలోకి చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంది. అంత మాత్రమే కాకుండా నిరుపయోగంగా మారిన పంట కాల్వ వినియోగంలోకి రానుంది. సమీపంలోని భూములలో భూగర్భ జలమట్టం పెరగనుంది. ప్రభుత్వ నిర్ణయంతో జల వనరులు భద్రం కానున్నాయి.

వినియోగంలోకి

కొన్నేళ్లుగా మూతపడిన పంట కాల్వ వినియోగంలోకి రానుంది. వర్షాలు కురిస్తే ఈ కాల్వ ద్వారా దిగువ ప్రాంతాలకు సాగునీరు పుష్కలంగా చేరనుంది. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంతో 20 ఎకరాల బీడు భూములు సాగులోకి రానున్నాయి. ఇప్పటివరకు బీటలు వారి నిరుపయోగంగా మారిన భూములన్ని సస్యశ్యామలం కానున్నాయి. ఆ భూములు సాగులోకి వేస్తే సిరులు పండనున్నాయి. తద్వారా 30 మంది రైతులకు ప్రయోజనం కలగనుండగా, చుట్టుపక్కల 25 ఎకరాలు సాగులోకి రానున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఆ ప్రాంతం వ్యవసాయ భూమిగా మారడం, నిరంతరం సాగులోకి రావడంతో రైతులు లబ్ధి పొందనున్నారు. కాల్వ పరివాహక ప్రాంతమంతా పుష్కలంగా పంటలు సాగు కానుండగా, మరోవైపు దిగుబడులు మరింత పెరగనున్నాయి. తద్వారా రైతులు ఆర్థికంగా ఎదగనున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

# రెండేళ్ల పాలన - నమ్మకంకార్యక్రమాన్నివిజయవంతం చేయాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



బాపట్ల :(పెన్ పవర్) జూన్ 17 : ఈనెల 19 న జిల్లా కేంద్రం లో నిర్వహించే రెండేళ్ల పాలన నమ్మకం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి 2 ఏళ్ళు పాలన - నమ్మకం కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19 న జిల్లా కేంద్రం లో నిర్వహించే రెండేళ్ల పాలన - నమ్మకం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మరియు ఎమ్మెల్సీలు, జిల్లాలోని శాసనసభ్యులు ఎంపీ పాల్గొనడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గడచిన రెండేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు పరస్తోందని, ఈ విజయాల స్ఫూర్తితో మరింత ముందుకు సాగేందుకు, రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం పేరిట వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ వేడుకలను బాపట్ల జిల్లా వేడుకలలో రెండేళ్లలో ప్రభుత్వం అమలు పరిచిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పునరావలోకనం చేసి, అవి లబ్దిదారుల జీవితాలను అనందమయం చేసిన తీరును వారితో ముచ్చటించడం జరుగుతుందన్నారు. వేడుకల వేదిక వద్ద వివిధ శాఖల చే 10 స్టాళ్లను ఏర్పాటు చేసి తమ తమ శాఖల ద్వారా అమలౌతున్న పథకాల సమాచారంతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన అన్నదాత సుఖీ భవ, తల్లికి వందనం, పెంచిన పింఛన్ల పంపిణీ, ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకారుల సేవలో, స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి తదితర సంక్షేమ కార్యక్రమాల లబ్దిదాలతో ఇంటర్ యాక్షన్, అభినందన, అతిధుల ప్రసంగం ఉంటుందన్నారు. ఓవరాల్ ఇంచార్జి జాయింట్ కలెక్టర్ పర్యవేక్షిస్తారని, ఆర్డిఓ ఏర్పాట్లను సమన్వయం, అతిధుల ఆహ్వానం, ప్రొటోకాల్ అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మినిట్,మినిట్ ప్రోగ్రాం,మున్సిపాలిటీ, మరియు జిల్లాకు సంబంధించి నోట్ తయ్యారు చేయాలని సి పి ఓ ను ఆదేశించారు.లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ వంటి అంశాలకు సంబంధించి స్థానిక డిఎస్పి పర్యవేక్షించాలన్నారు. డిఆర్డిఏ మెప్మా వీడీలు 5 వేల మంది లబ్ధిదారులను మొబిలైజేషన్ చేయాలన్నారు. బ్యాక్ డ్రాప్ పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఎల్ ఈ డీ ఏర్పాటు చేయాలని ఐ అ పి ఆర్, ఏ డి ని ఆదేశించారు. కార్యక్రమానికి విద్యుత్ అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ ఈ ని ఆదేశించారు. ఏ శాఖలకు సంబంధించి విధులను వారు సక్రమంగా నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ పారిపాలన అధికారి మల్లిఖార్జున రావు, కోఆర్డినేటర్ సెక్షన్ పర్యవేక్షకులు షఫి తదితరులు పాల్గొన్నారు.

# ప్యార్లీలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగింపు



బాపట్ల:)( పెన్ పవర్) జూన్17 బాపట్ల జిల్లాలో కర్లపాలెం మండల పరిధిలోని ప్యార్లీ గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. టోర్నమెంట్‌లో పెద్దపులుగువారిపాలెం జట్టు అద్భుత ప్రతిభ కనబర్చి విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో పోటీపడిన ప్యార్లీ మల్లెలవారిపాలెం జట్టు రన్నరప్‌గా నిలిచింది.ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ ముఖ్య అతిథిగా హాజరై విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు మరియు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్య భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ యువతను ఆరోగ్యవంతమైన జీవనశైలికి ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.

విజేతలు:

మొదటి బహుమతి: పెద్దపులుగువారిపాలెం

రెండో బహుమతి: ప్యార్లీ మల్లెలవారిపాలెం

ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు మద్దాల ముసలయ్య, గొర్రుముచ్చు మీరయ్య, దేవరంపాటి రాజా స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువత మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏ .పి .డి .ఏ .స్ .సి . జిల్లా మేనేజర్ మహమ్మద్. అయుబ్ పై చర్యలు తీసుకోవాలి షేక్. కాలేషా



విజయవాడ, పెన్ పవర్, జూన్, 17, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా త్రిచక్ర మోటార్ వాహనాలను ఇవ్వటానికి ఆన్ లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించింది. నియోజకవర్గానికి 10 మోటర్ వాహనాలను ఇవ్వలని నెల్లూరుజిల్లా వ్యాప్తంగా 80 త్రిచక్ర మోటార్ వాహనాలను అందించింది. అయితే జిల్లా దివ్యాంగుల దివ్యాంగుల కార్పొరేషన్ వారు విస్తృతంగా ప్రచారం చేయకపోవడంతో జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు తక్కువగా రావటం దానిని జిల్లాకమిటీ వారు క్షుణ్ణంగా పరిశీలించి 80 వాహనాలకు 39 మంది దివ్యాంగులను అర్హులుగా ప్రకటించింది. మిగిలి పోయిన 41 మోటార్ వాహనాలను జిల్లాలోని నియోజకవర్గాల వారీగా అర్హులైన దివ్యాంగులు మరొకసారి దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం కల్పించవలసిందిగా తేదీ.08.06.2026 న ఏ.డి. ని కలిసి అర్జీ ఇచ్చిన నేటికీ పట్టించుకోకపోవడంతో చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన చైర్మన్ నెల్లూరు జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహమ్మద్. అయూబ్ తో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది..

# నమ్మకం" కార్యక్రమం పకడ్బందీగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్





బాపట్ల:( పెన్ పవర్) జూన్ 17 : ఈ నెల 19వ తేదీ శుక్రవారం జిల్లా కేంద్రంలోని తూర్పు సత్రం వద్ద నిర్వహించనున్న కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన -- "నమ్మకం" కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్., అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమ ఏర్పాట్ల పై తూర్పు సత్రం వద్ద వివిధ శాఖల అధికారులతో బుధవారం సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి,ఎమ్మెల్సీ లు,యం పి,శాసన సభ్యులు పాల్గొంటారని తెలిపారు. "ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి ఫలితాలను తెలియజేసే ముఖ్యమైన కార్యక్రమం ఇది. ప్రజల్లో ప్రభుత్వంపై మరింత విశ్వాసాన్ని పెంపొందించేలా కార్యక్రమ నిర్వహణ ఉండాలి" అని అన్నారు. "కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేయాలి. వేదిక నిర్మాణం, బ్యారికేడింగ్, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, పార్కింగ్ తదితర అంశాల్లో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు" అని స్పష్టం చేశారు. ప్రాంగణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, మున్సిపల్ అధికారులు ప్రత్యేక పారిశుధ్య బృందాలను ఏర్పాటు చేసి కార్యక్రమానికి ముందు, తర్వాత శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. "విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలి. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని పోలీసు శాఖ అధికారులు భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డి యం / హెచ్ ఓ ను ఆదేశించారు. "ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలపై మరింత నమ్మకం కలిగించేలా కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా నిర్వహిద్దాం" అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న,ఆర్డీఓ హరి కుమార్,డి యం ఒ హెచ్ ఓ.డాక్టర్ ఎస్.విజయమ్మ,సివిల్ సప్లైస్ డి యం.శ్రీలక్ష్మి,ఆర్ టి సి ఆర్ యం.విమల,సి పి ఓ. ఏ.ఎస్.రాజు,పశు సంవర్ధక శాఖ,జెడి వేణు గోపాల్,మున్సిపల్ కమిషనర్ యం.హాసిని, తహశీల్దార్ షేక్ సలీమా,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు సత్రం భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం : పేరం గరుడాచలం నాయుడు



బాపట్ల:( పెన్ పవర్) జూన్ 17 బాపట్ల పట్టణంలోని తూర్పు సత్రం భూములు అన్యాక్రాంతం అవుతున్నప్పటికీ గత పాలకవర్గం చోద్యం చూస్తూ కాలక్షేపం చేసిందని స్వర్గీయ పేరం గరుడాచలం నాయుడు అభిమానులు విమర్శించారు. తూర్పు సత్రం భూముల పరిరక్షణ కోసం తాము నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ, కూటమి ప్రభుత్వ హయాంలోనూ కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆశించిన స్థాయిలో సహకరించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ పరిధిలో ప్రజల ఆస్తిగా ఉన్న తూర్పు సత్రం భూములను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఆక్రమణలను అడ్డుకోవాలని, భూముల పరిరక్షణకు స్పష్టమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఈ అంశంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని గరుడాచలం నాయుడు అభిమానులు పేర్కొన్నారు.


# జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి ప్రజలకి వెన్నుపోటు పొడిచారు రాచకొండ లక్ష్మయ్య

గుంటూరు, పెన్ పవర్, జూన్, 17, రాజన్న బిడ్డ అటు తల్లి ఇటు చెల్లెలు కలిసి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలన చేశారని లక్ష్మయ్య మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు సిపిఎస్ రద్దు చేస్తానని, అమ్మఒడి, పెన్షన్లు పెంపు పేరుతో ప్రజలకి జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారన్నారు. 2019 ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రాధాన్యమిచ్చిందన్నారు. బీసీ సంక్షేమ శాఖ తరఫున గతంలో కూడా అమలు చేయని ఎన్నో పథకాలను కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రభుత్వ విద్యా సంస్థలతో పాటు హాస్టళ్లు, గురుకులాల్లో ఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు వచ్చాయన్నారు. వైసీపీ, కూటమి ప్రభుత్వాల అభివృద్ధిపై చర్చకు రావాలని మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డికి మరియు వైసీపీ నాయకులకు లక్ష్మయ్య సవాల్ విసిరారు. ఏ శాఖపైనైనా, రాష్ట్రంలో ఏ నియోజక వర్గంలోనైనా చేపట్టిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య స్పష్టంచేశారు.



# శ్మశానాల అభివృద్ధి సాంస్కృతిక వారసత్వంలో భాగమే : ప్రత్తిపాటి

## బండారుపల్లివారి పాలెం శ్మశానవాటికలో రూ.10లక్షలతో నిర్మించిన మరణానంతర క్రతువుల భవనాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి.



చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 17: నాదెండ్ల : మరుభూముల అభివృద్ధి, సుందరీకరణను మన సాంస్కృతిక వారసత్వ విధానాల్లో భాగంగానే చూడాలని, జనావాసాలకు దూరంగా విసిరేసినట్టుండే శ్మశానాలను గాలికి వదిలేయడం ఏమాత్రం మంచిదికాదని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. బుధవారం ఆయన నాదెండ్ల మండలం సాతులూరులో పర్యటించారు. పంచాయతీ పరిధిలోని బండారుపల్లి వారి పాలెం శ్మశానవాటికలో రూ.10లక్షల దాతల నిధులతో నిర్మించిన మరణానంతర క్రతువుల భవనాన్ని మరియు మార్చురి బాక్స్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం హైస్కూల్ ప్రక్కన ఉద్యానవన శాఖ ప్రభుత్వ 16 లక్షల రాయితీతో 3.5 ఎకరాలలో ఏర్పాటు చేసిన నర్సరీని ప్రారంభించి, గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం శ్మశానాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, నాడు రాష్ట్రంలోని ఎన్నో మరుభూములు స్వర్గపురులుగా మారాయని ప్రత్తిపాటి చెప్పారు. మరణానంతరం మనిషి తొలి గమ్యస్థానమైన శ్మశానాలను చిన్నచూపు చూడటం తగదని, స్వయంగా ఆ కైలాసనాథుడే అక్కడే కొలువై ఉంటాడనే పరమ రహస్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. ఉద్యాన పంటల సాగుపై రైతాంగం దృష్టి సారించాలని, ప్రభుత్వ రాయితీలు, సబ్సిడీలు వినియోగించుకొని లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కుంచాల వసంతరావు, వజ్జా సింగయ్య, వేముల నాగేశ్వరరావు, స్వాములు, పుల్లారెడ్డి, నందిగాం శివయ్య, ఈదర సాంబశివరావు, బండారుపల్లి మస్తాన్ రావు, నడింపల్లి వెంకటేశ్వరావు, చుండీ అనిల్, సి.వి.ఏ.పీ. యూనిట్ యంగ్ ప్రొఫెషనల్ మొహమ్మద్ అలీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ స్తూపం ఆవరణను పరిశీలించిన ఆర్డీవో

భట్టిప్రోలు, పెన్ పవర్,(జూన్ 17) మండల కేంద్రమైన భట్టిప్రోలు లో గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి వినోద్ కుమార్ పర్యవేక్షణలో జరగనున్న యోగా కార్యక్రమ ప్రదేశాన్ని రేపల్లె ఆర్డిఓ శ్రీదేవి బుధవారం పరిశీలించారు.స్థానిక బౌద్ధ స్తూపం ఆవరణలో గురువారం ఉదయం 6 గంటలకు ప్రారంభం కానున్న యోగా కార్యక్రమాల ఏర్పాట్లకు సంబంధించి ఆమె పరిశీలన చేపట్టారు.మండల స్థాయి అధికారులకు ఆమె పలు సూచనలు చేశారు.రానున్న అధికారులకు,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాల్సిన బాధ్యతలను మండల స్థాయి అధికారులకు ఆమె వివరించారు. ఆర్డిఓ పాల్గొన్న కార్యక్రమంలో తహసీల్దారు జి నాగరాజు,ఎంపీడీవో ఎన్ వెంకటరమణ, డిప్యూటీ ఎంపీడీవో విజయబాబు, రెవిన్యూ కార్యాలయ జె ఎ శ్రీనివాసరావు,భట్టిప్రోలు విఆర్ఓ పీ.కాళీ కృష్ణ పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



# చిలకలూరిపేట అభివృద్ధి అంటే ప్రత్తిపాటి పేరే గుర్తుకు వస్తుంది: కంచర్ల శ్రీనివాసరావు




చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 17: చిలకలూరిపేట : ప్రత్తిపాటి గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరై తమ ప్రతిభను, సామర్థ్యాన్ని నిరూపించుకొని ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ముందుకు రావడం అభినందనీయమని ప్రత్తిపాటి ఫౌండేషన్ కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రత్తిపాటి అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే ప్రత్తిపాటి" అనే మాట చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుందని అన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వంటి దూరదృష్టి కలిగిన నాయకుడు ఈ నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా ఉండటం తనతో పాటు నియోజకవర్గ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్తిపాటి పుల్లారావు చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొండవీడు కొండ అభివృద్ధి, టిడ్కో గృహాల నిర్మాణం, ఆటోనగర్ అభివృద్ధి, చిలకలూరిపేట పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ వంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. చిలకలూరిపేటలో అభివృద్ధి గురించి మాట్లాడితే ముందుగా గుర్తుకు వచ్చేది ప్రత్తిపాటి పుల్లారావు పేరేనని అన్నారు. గత మూడు దశాబ్దాలుగా నిరంతరంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వేలాది మంది పేదలకు ఉచితంగా కంటి చికిత్సలు అందించి, అనేక మందికి కంటిచూపు ప్రసాదించిన నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు మాత్రమేనని శ్రీనివాసరావు పేర్కొన్నారు. అదే విధంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తూ వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి భారీ ఉద్యోగ మేళాల నిర్వహణకు లక్షల రూపాయలు వ్యయం అయినప్పటికీ, ప్రజా సేవే లక్ష్యంగా తన సొంత నిధులను ఖర్చు చేస్తూ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు అని అన్నారు. యువతకు ఉపాధి, వృద్ధులకు అండదండలు, ప్రజలకు సేవ అందించడంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని కంచర్ల శ్రీనివాసరావు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకత్వం ఉన్నంతకాలం చిలకలూరిపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సర్వీస్ రోడ్లపై నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు కమిషనర్ కె.మయూర్ అశోక్





గుంటూరు, పెన్ పవర్, జూన్, 17, బుధవారం కమిషనర్ జాతీయ రహదారి వెంబడి సర్వీస్ రోడ్లను, అమరావతి రోడ్, ఆర్టీఓ కార్యాలయం రోడ్ లోని అన్న క్యాంటీన్లను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు వెంబడి పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని, వ్యర్ధాలను తక్షణమే తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నగర పరిధిలోని రోడ్లపై ఇష్టారాజ్యంగా చెత్త, ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రదానంగా కొబ్బరి బోండాలు వంటి వ్యర్థాలు వచ్చే వీధి వ్యాపారులకు

వ్యర్థాలను రోడ్ల పక్కన వేయవద్దని నోటీసులు ఇవ్వాలన్నారు. బహిరంగ ప్రదేశాలను అపరిశుభ్రంగా మార్చేలా వ్యవహరించే వారిపై భారీగా అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. అదేవిధంగా, నగరంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చూడడంలో భాగంగా డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్ ను పూర్తిగా తీసివేయాలన్నారు. డ్రైన్ల నుండి తీసిన సిల్ట్‌ను రోడ్ల పక్కనే వదిలేయకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే అక్కడ నుండి తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అమరావతి రోడ్, ఆర్టీఓ ఆఫీస్ రోడ్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్లల్లో పేదలకు అందుతున్న భోజన నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు, క్యాంటీన్లలో కల్పించిన తాగునీరు, కూర్చునే సదుపాయం వంటి వివిధ మౌలిక వసతులను పరిశీలించారు. క్యాంటీన్ల లోపల, వెలుపల పరిశుభ్రతను పాటించాలని,

ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన సేవలందించాలని క్యాంటీన్ నిర్వాహకులకు, జిఎంసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, బయలాజిస్ట్ శేషయ్య, డిఈఈలు రమేష్ బాబు, వెంకటరమణ, ఎస్ఎస్ సోమశేఖర్, రాజేష్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన కో-ఆపరేటివ్ బ్యాంకు

గూడూరు, పెన్ పవర్, జూన్ 17 మల్లవోలు గ్రామంలోని కుమ్మరి పాలెంకు చెందిన శ్రీమతి రాచమల్ల సావిత్రమ్మ గారు మరణించగా, వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం మల్లవోలు కో-ఆపరేటివ్ బ్యాంకు తరఫున రూ.10,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లవోలు కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు ముద్దినేని వెంకటేశ్వరరావు (కొండ), అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, మాజీ సర్పంచ్ కునపు రెడ్డి పెద్దిరాజులు, పీఏసీఎస్ డైరెక్టర్లు పూల నాగరాజు, అబ్రహం, బ్యాంకు సెక్రటరీ తుమ్మల గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు రాచమల్ల సావిత్రమ్మ గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. అలాగే మల్లవోలు కో-ఆపరేటివ్ బ్యాంకు సామాజిక బాధ్యతలో భాగంగా నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు.



# 19న కూటమి సక్సెస్ రీ సౌండ్

**విశాఖపట్టణం, జూన్ 17, పెన్ పవర్:** ఏపీలో టీడీపీ కూటమి రెండేళ్ళ పాలన పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తొలి సభను రాయలసీమ రీజియన్ లో నిర్వహించారు. అది బ్రహ్మాండమైన తీరులో సక్సెస్ అయింది అని కూటమి నేతలు అంతా ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విశాఖలో రెండవ సభకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వారాంతంలో విశాఖలో పెద్ద ఎత్తున సభను నిర్వహించి ఉత్తరాంధ్రాలో కూటమి సక్సెస్ మీద రీసౌండ్ చేయాలని భావిస్తున్నారు. ఈసారి విశాఖలో నిర్వహించే సభకు కేంద్ర మంత్రులు పలువురు హాజరవుతారని అంటున్నారు. అలాగే ఏపీలోని కీలక మంత్రులు అంతా ఈ సభకు వస్తారని చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి నారా లోకేష్ తో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్ రామ్మోహన్ నాయుడు సహా అంతా ప్రసంగించబోతున్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనకు 12 ఏళ్ళు పూర్తి కావడంతో ఆ సంబరాలను అలాగే ఏపీలో కూటమి రెండేళ్ళ విజయోత్సవాలను కలిపి నిర్వహిస్తామని చెబుతున్నారు ఈ నెల 19న విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ మైదానంలో నిర్వహించే ఈ సభకు ఏర్పాట్లు జోరుగా చేస్తున్నారు. వేలాదిగా ప్రజానీకం ఈ సభకు హాజరవుతుందని అంచనా వేస్తున్నారు. ఉత్తరాంధ్రాలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా కూటమి నేతలు తెలియ చేస్తారని అంటున్నారు. రెండేళ్ళలో పెద్ద ఎత్తున పరిశ్రమలు విశాఖ సహా మూడు జిల్లాలకు వచ్చిన సంగతిని కూడా గుర్తు చేస్తున్నారు. కూటమికి ఉత్తరాంధ్రాలో ఇప్పటికే రాజకీయంగా మంచి పట్టు ఉంది. దానిని మరింతగా బిగించేందుకు ఈ విజయోత్సవ సభను ఉపయోగించుకుం టారని అంటున్నారు. రానున్న కాలంలో స్థానిక సంస్థలు జరగనున్నాయి. దాంతో ఆ ఎన్నికల కోసం కూడా ఈ తరహా సభని వినియోగించుకోవాలన్న ప్రణాళికతో కూటమి పెద్దలు ముందుకు సాగుతున్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో ఏకపక్షంగా ఉత్తరాంధ్ర కూటమికి జై కొట్టింది. ఏజెన్సీలో రెండు సీట్లు తప్ప మొత్తం అన్నీ కూటమి పార్టీలే గెలుచుకున్నాయి. ఇపుడు తాము అభివృద్ధి చేసి చూపిస్తున్నామని కూటమి నేతలు చెబుతున్నారు. మొత్తం మీద చూస్తే ఈ నెల 19న జరిగే సభ అదిరిపోయే లెవెల్ లో ఉంటుందని కూటమి నాయకులు చెబుతున్నారు. తిరుపతి సభను మించేలా జరపాలని చూస్తున్న కూటమి నేతల ప్రయ త్నాలు ఒక ఎత్తు అయితే విశాఖ సభ చేసే రీ సౌండ్ పొలిటిక ల్ గా ఏపీలో ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుంది అన్నది చర్చగా ఉంది. చూడాలి మరి ఈ సభలో చంద్రబాబు పవన్ లోకేష్ ఇచ్చే స్పీచ్ ల వేడి వాడి ఎలా ఉండబోతోందో.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఓటమి నాలో కసి పెంచింది..

- మొదటి పేజి తరువాయి

నుంచే అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తున్నామని తెలిపారు. 2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయినప్పుడు కలిగిన బాధ, ఆవేదన తనలో కసి పెంచిందని లోకేష్ గుర్తుచేసుకున్నారు. ఆ కసితోనే ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నానని, 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోనే మూడో అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజలు తనకు కొండంత అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సుమారు రూ.1200 కోట్ల అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, భూగర్భ విద్యుత్ లైన్లు, తాగునీరు, గ్యాస్ పైప్ లైన్ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో కేంద్రం నుంచి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వంద పడకల ఆసుపత్రి, పార్కులు, కమ్యూనిటీ భవనాలు, స్మశాన వాటికల అభివృద్ధి వంటి పనులు వేగంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై లోకేష్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "పులివెందుల ఎమ్మెల్యే బెంగళూరులో కాకుండా ఏపీలో నివసిస్తే వాస్తవాలు తెలుస్తాయి. ఆయన వారంలో మూడు రోజులు బెంగళూరు, ఒకరోజు తాడేపల్లి, మరో మూడు రోజులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. అందుకే ఆయనను 'బెంతహై' (బెంగళూరు, తాడేపల్లి, హైదరాబాద్) అని పిలవాల్సి వస్తోంది" అని ఎద్దేవా చేశారు. విజనరీకి, ప్రిజనరీకి చాలా తేడా ఉంటుందని, ప్రిజనరీ ఆలోచనలు ఎప్పుడూ జైలు చుట్టూనే తిరుగుతాయని విమర్శించారు. హోంమంత్రి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన లోకేష్, "గొడ్డలి బ్యాచ్‌కు మహిళలను గౌరవించే సంస్కారం లేదు" అని మండిపడ్డారు.

డీఎస్సీ నోటిఫికేషన్‌పై వైసీపీ చేస్తున్న ఆరోపణలను లోకేష్ తిప్పికొట్టారు. "జగన్ ఎన్ని జన్మలెత్తినా డీఎస్సీ ప్రక్రియను ఆపలేరు. కూటమి ప్రభుత్వం కేవలం 150 రోజుల్లోనే 16 వేల టీచర్ పోస్టులు భర్తీకి శ్రీకారం చుట్టింది. హారిజాంటల్ రిజర్వేషన్ గురించి అవగాహన లేని వైసీపీ నేతలే కోర్టుల్లో 240 కేసులు వేసి అడ్డుకుంటున్నారు. డీఎస్సీపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు నేను సిద్ధం" అని సవాల్ విసిరారు. నిడమర్రు ఆర్వోబీని 18 నెలల్లో పూర్తి చేస్తామని, మంగళగిరిని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని లోకేష్ పునరుద్ఘాటించారు.

## గొడ్డలి పార్టీ బతికితే రాష్ట్రానికి అంధకారమే

"గొడ్డలి పార్టీ మళ్లీ పుంజుకుంటే రాష్ట్రం అంధకారంలోకి వెళ్లడం ఖాయమ"ని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. వెన్నుపోటు అనే పదానికి జగనే పేటెంట్ తీసుకున్నారని, దానికి కర్త, కర్మ, క్రియ అన్నీ ఆయనేనని ఎద్దేవా చేశారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని, పదవి కోసం కాంగ్రెస్‌ను, ఆస్తి కోసం కన్నతల్లిని, చెల్లిని సైతం వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్‌దని ఆరోపించారు.

డీఎస్సీ నియామకాల విషయంలో జగన్ తప్పుడు ప్రచారంతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ము, ధైర్యం ఉంటే మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించి డీఎస్సీపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. రొయ్యల మేత ధరలు జగన్ హయాంలో ఎంతలా పెరిగాయో ఆధారాలతో సహా చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆయా కంపెనీలకు కులాన్ని ఆపాదించడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు. గతంలో జగన్ ప్రచారం చేసిన అబద్ధాలను సమర్థవంతంగా తిప్పికొట్టలేకపోవడం తమ తప్పేనని అంగీకరించిన అచ్చెన్నాయుడు, ఈసారి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. వాస్తవాలు, గణాంకాలతో జగన్ చేసే ప్రతి ఆరోపణను తిప్పికొడతామన్నారు. హోం మంత్రి అనితను రాజకీయంగా ఎదుర్కోలేకనే వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారనే స్పృహ లేకుండా మాట్లాడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్య నిషేధం సహా గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని జగన్‌కు, కూటమి మేనిఫెస్టో గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అచ్చెన్నాయుడు తేల్చి చెప్పారు.

## మళ్లీ యాక్టివ్ కానున్న భార్గవ్ రెడ్డి

**విజయవాడ, జూన్ 17, పెన్ పవర్:** అధికారం పోయాక అగ్రెసివ్నెస్ పోయింది.. టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ పెట్టడం మరచిపోయి అకౌంట్‌నే పోగొట్టుకున్నారా? వైసీపీ సోషల్ మీడియాకు పట్టిన 'హ్యాకింగ్' గ్రహణాన్ని వీడించాలంటే.. మళ్లీ ఆ 'భార్గవ' రాముడే రావాలా? ఇప్పుడు నెట్టింట ఇదే చర్చ నడుస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగంలో ఇటీవల జరిగిన ఒక పరిణామం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. వైసీపీ అధికారిక ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాక్‌కు గురికావడం.. అందులో హ్యాకర్లు అసభ్యకరమైన కంటెంట్‌ను పోస్ట్ చేయడంతో మెటా యాజమాన్యం ఆ పేజీని బ్లాక్ చేసింది. ఈ ఘటన పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేయడమే కాకుండా వైసీపీ సోషల్ మీడియా విభాగ నిర్వహణలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతోంది. ప్రస్తుతం నెటిజన్లు, పార్టీ మద్దతుదారుల మధ్య ఒకే ఒక చర్చ నడుస్తోంది.. "వైసీపీ సోషల్ మీడియా మళ్లీ పూర్వవైభవం సాధించాలంటే సజ్జల భార్గవ్ రెడ్డి మళ్లీ బాధ్యతలు చేపట్టాల్సిందేనా? అన్న చర్చ సాగుతోంది. సాధారణంగా ఒక ప్రధాన రాజకీయ పార్టీకి సంబంధించిన అధికారిక సోషల్ మీడియా ఖాతాలకు అత్యున్నత స్థాయి భద్రత ఉండాలి. కానీ తాజా హ్యాకింగ్ ఘటన చూస్తుంటే అడ్మిన్లు కనీస జాగ్రత్తలు తీసుకోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సైబర్ నిపుణుల అభిప్రాయం ప్రకారం అడ్మిన్లలో ఎవరో ఒకరు అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయడం... సిస్టమ్ లేదా అకౌంట్ పాస్‌వర్డ్‌లను చాలా సాదాసీదాగా ఉంచడం... టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వంటి ప్రాథమిక భద్రతా ప్రమాణాలను ఎనేబుల్ చేయకపోవడం.. ఇలాంటి సాంకేతిక నిర్లక్ష్యం వల్లే లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్న అధికారిక పేజీ హ్యాకర్ల చేతుల్లోకి వెళ్ళిపోయిందని.. ఇది పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ తర్వాత మందగమనం వైసీపీ 2014 నుండి 2019 వరకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దాని సోషల్ మీడియా వింగ్ అత్యంత 'ఆర్గానిక్'గా పకడ్బందీగా పనిచేసింది. అప్పట్లో ప్రత్యర్థులపై డిజిటల్ వేదికలపై వైసీపీ సాధించిన పైచేయి పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ సోషల్ మీడియాలో ఆ పాత దూకుడు కనిపించలేదు. ప్రభుత్వంలో బిజీ అయిపోవడం వల్లో..లేదా సరైన లీడర్‌షిప్ లేకపోవడం వల్లో కానీ డిజిటల్ వేదికలపై పార్టీ పట్టు సడలిందనేది వాస్తవం. అగ్రెసివ్ పాలిటిక్స్ ఈ క్రమంలోనే సజ్జల భార్గవ్ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా బాధ్యతలను స్వీకరించారు. ఆయన ఎంట్రీతో సీన్ పూర్తిగా మారిపోయింది. భార్గవ్ రెడ్డి తన టీమ్‌తో కలిసి సోషల్ మీడియాను అత్యంత వ్యూహాత్మకంగా, అగ్రెసివ్‌గా మార్చారు. కార్యకర్తల అభిప్రాయం ప్రకారం .. "భార్గవ్ రెడ్డి ఉన్నప్పుడు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంలో సోషల్ మీడియా సైన్యం క్షణం కూడా ఆలస్యం చేయలేదు. టెక్నికల్ సెక్యూరిటీతో పాటు పొలిటికల్ కౌంటర్లలోనూ ఆయన టీమ్ పర్ఫెక్ట్ సిస్టమాటిక్ అప్రోచ్‌ను ఫాలో అయ్యింది. అయితే ఇటీవల ప్రభుత్వం దిగిపోయిన తర్వాత భార్గవ్ రెడ్డి, ఆయన కోర్ టీమ్ వైసీపీ సోషల్ మీడియా బాధ్యతల నుంచి తప్పుకున్నారు. వారు పక్కకు తప్పుకున్న కొద్ది రోజులకే ఇలాంటి భారీ భద్రతా లోపం జరగడం.. ఏకంగా ఫేస్‌బుక్ పేజీనే కోల్పోవాల్సి రావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికల్లో వైసీపీ అభిమానులు, కార్యకర్తలు ఒకే విషయాన్ని డిమాండ్ చేస్తున్నారు. మళ్లీ భార్గవ్ రెడ్డినే రంగంలోకి దించాలని కోరుతున్నారు. ఆయన వస్తేనే సోషల్ మీడియా మళ్లీ గాడిలో పడుతుందని.. ప్రత్యర్థులకు గట్టి కౌంటర్లు ఇవ్వడం సాధ్యమవుతుందని గట్టిగా నమ్ముతున్నారు. వ్యక్తుల మార్పు కంటే సోషల్ మీడియా నిర్వహణకు బలమైన సైబర్ భద్రతా వ్యవస్థలు అవసరమని నిపుణులు చెబుతున్నప్పటికీ రాజకీయాల్లో వ్యూహాలు ప్రతివ్యూహాలు నడపడానికి సమర్థుడైన లీడర్ అవసరం. మరి ఈ సంక్షోభం నేపథ్యంలో వైసీపీ అధిష్టానం సోషల్ మీడియా బాధ్యతలను మళ్లీ భార్గవ్ ?డికి అప్పగిస్తుందా? లేక కొత్త వ్యూహంతో ముందుకు వెళ్తుందా? అనేది వేచి చూడాలి.

# భోగాపురం ఎయిర్ పోర్టుకు బస్సులు

**శ్రీకాకుళం, జూన్ 17, పెన్ పవర్:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం తుది దశకు చేరుకుంది. మరి కొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది. జూలై నుంచి అధికారికంగా విమాన రాకపోకలు ప్రారంభం కానున్నాయి. అయితే విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ కు చాలా రహదారులు ఉన్నాయి. 52 కిలోమీటర్ల దూరం కాగా.. ట్రాఫిక్ ఇబ్బందులతో దాదాపు రెండు గంటల సమయం పట్టే అవకాశం ఉంటుంది. ఈ ఇబ్బందులను అధిగమించి నేరుగా విశాఖ నగరం నుంచి ఎయిర్పోర్ట్ కు రహదారులను మెరుగుపరిచేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే విశాఖ నుంచి భోగాపురం వెళ్లడానికి విమాన ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందుల పరిష్కారం పై.. ఆంధ్రప్రదేశ్ విమాన ప్రయాణికుల సంఘం జిఎంఆర్ సంస్థకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. విమాన ప్రయాణికులు తమ సొంత కార్లపై భోగాపురం వెళితే ట్రాఫిక్ మరింత ఇబ్బందికరంగా మారుతుందని.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేసింది. విశాఖ నుంచి వచ్చే విమాన ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జిఎంఆర్ సంస్థ సరికొత్త ఆలోచన చేసింది. విశాఖ నగరంలో 9 చోట్ల వెయిటింగ్ లాంజ్ లు ఏర్పాటు చేయనుంది. దేశంలోనే తొలిసారి ఇటువంటి ఏర్పాట్లు చేయడం. తొలి విడతలో ఐదు లాంజ్ లు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నంలో ఉంది. ఇందుకోసం జిఎంఆర్ గ్రూపు ముంబైలో ప్రత్యేకంగా కంటైనర్లను తయారుచేస్తోంది. 40 అడుగుల వెడల్పు, పది అడుగుల పొడవు కలిగిన కంటైనర్లు లాంజ్ రూపంలో అందుబాటులోకి రానున్నాయి. భోగాపురం వెళ్లాల్సిన విమాన ప్రయాణికులు వారికి సమీపంలో ఉన్న కంటైనర్ల వద్దకు చేరుకుంటే.. అక్కడి నుంచి ఆర్టీసీ నడిపే ఎలక్ట్రిక్ బస్సుల్లో భోగాపురం ఎయిర్పోర్ట్ వెళ్ళవచ్చు. దీనివల్ల విమానాశ్రయ మార్గంలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. తక్కువ చార్జీలతో విమానాశ్రయానికి చేరుకోవచ్చు. భారతదేశంలోనే తొలిసారిగా విమాన ప్రయాణికుల కోసం కంటైనర్ లాంజ్ అందుబాటులోకి వస్తుండడం విశేషం. విశాఖ మహా నగరానికి ప్రభుత్వం 50 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించింది. వాటిలో తొలి విడత 20 బస్సులు నాలుగు రోజుల్లో విశాఖకు రానున్నాయి. మరోవైపు చార్జింగ్ స్టేషన్ల నిర్మాణం కూడా చురుగ్గా సాగుతోంది. బస్సులు రాగానే ట్రైల్ రన్ కూడా నిర్వహిస్తారు. వీటిలో పది బస్సులు గాజువాక నుంచి జాతీయ రహదారిలో ఆనందపురం మీదుగా భోగాపురం వరకు తిరుగుతాయి. మరో 10 బస్సులు గాజువాకలో బయలుదేరి నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల మీదుగా భోగాపురం విమానాశ్రయానికి వెళ్తాయి. ట్రయల్ రన్ లో భాగంగా చెక్ ఇన్ కౌంటర్లు, లగేజీ స్కానింగ్ వంటి వాటికి సంబంధించి ప్రక్రియను నిర్వహిస్తున్నారు. మరోవైపు జూలై 5న అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం గా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం రావాల్సి ఉంది.

**అప్పుడే రద్దీ**

విజయనగరం జిల్లాలో నిర్మించిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. నెలల కిందట ప్రధాన పనులు జరగడంతో రాయల్ రన్ కూడా జరిగింది. ఢిల్లీ నుంచి వచ్చిన తొలి ఎయిర్ ఇండియా వాలిడేషన్ ఫ్లైట్ భోగాపురం విమానాశ్రయం రన్ వే పై దిగింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భారీ విమానాలు కూడా ల్యాండ్ అయ్యేలా భోగాపురం ఎయిర్పోర్ట్ రన్ వేను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ఈ ట్రయల్ రన్ విజయంతో

రన్ వే సామర్థ్యం, భద్రత ప్రమాణాలపై అధికారులకు ఒక స్పష్టమైన అవగాహన వచ్చింది. దాదాపు పెండింగ్ పనులన్నీ తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోందిరాష్ట్ర విభజన హామీల్లో భాగంగా ఈ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించారు. ఈ ఎయిర్పోర్ట్ అందుబాటులోకి వస్తే విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు మాత్రమే కాకుండా ఒడిస్సా సరిహద్దు ప్రాంతాలకు కూడా ఇది ప్రధాన విమాన కేంద్రంగా మారనుంది. ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలకు విశాఖపట్నం ఉన్న విమాన ప్రయాణ భారం తగ్గడంతో పాటు.. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం తో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన విమాన సేవలు లభించనున్నాయి. ప్రస్తుతం ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడంతో సందర్శకులతో కిటకిటలాడుతోంది. విశాఖకు వచ్చే పర్యాటకులు సైతం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రస్తుతం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం రద్దీగా మారడం విశేషం.

# అనిత వర్సెస్ అమర్నాథ్...

**విశాఖపట్టణం, జూన్ 17, పెన్ పవర్:** టీడీపీ మంత్రి... అండ్ వైసీపీ పశ్చిమ గోదావరి జిల్లా సమన్వయకర్త. ఈ ఇద్దరు నేతల కేరాఫ్ అడ్రస్ అనకాపల్లి జిల్లానే. రాజకీయంగా టామ్ అండ్ జెర్రీ ఫైటింగే. రెండు పార్టీలకు చెందిన మిగిలిన నేతలు కాస్త అటో ఇటో సంయమనం పాటించినా.. ఈ ఇద్దరిది మాత్రం ఛాన్స్ దొరికితే రప్పా.. రప్పానే..! తాము ప్రతిపక్ష నేతగా.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పదునైన వ్యాఖ్యలతో విరుచుకుపడే వారు అనిత. ఆమెకు కౌంటర్ ఇవ్వడానికి అమర్నాథ్ ఘాటుగానే స్పందించే వారు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ఏకైక మంత్రి అయ్యారు అనిత. అందులోనూ... హోం లాంటి పవర్ ఫుల్ శాఖకు మంత్రి కావడంతో ఆమె మీద అటెన్షన్ పెరిగింది. టీడీపీ అధిష్టానానికి దగ్గరగా ఉండటం, కీలక కమిటీల్లో సభ్యురాలు అవడం వంటి కారణాలతో అనిత ప్రాధాన్యత బాగా పెరిగిందన్నది విస్తృతాభిప్రాయం. అదే సమయంలో హోం మంత్రి రాజకీయంగా చేసే విమర్శలు ఇటీవల ఘాటెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి చేసే వ్యాఖ్యలపై ఆ పార్టీ నేతలు మండి పడుతూ ఉంటారు. ఈ క్రమంలో అనిత దూకుడుకు బ్రేకులు వేయాల్సిందేనని డిసైడ్ అయ్యారట వైసీపీ లీడర్స్. తమ అధినేత, ఆయన కుటుంబ సభ్యుల పట్ల హోం మంత్రి వాడే భాష సరిగా లేదంటూ ఆమెకు.. ఆ భాషలోనే సమాధానం చెబుతామని హెచ్చరిస్తుంటారు ప్రతిపక్ష నాయకులు చాలామంది. అయితే... ఆ విషయంలో అందరికంటే ముందుగా కుండబద్దలు కొట్టేశారు మాజీ మంత్రి అమర్నాథ్. వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో చోడవరంలో భారీ బైక్ ర్యాలీ చేశారు అమర్నాథ్. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ కాక రేపాయి. జిల్లాలో ఒక మేకప్ మంత్రి ఉన్నారంటూ మొదలుపెట్టి.. మాజీ మినిస్టర్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. మా మేడంను అంత మాట అంటారా అంటూ పాయకరావుపేట టీడీపీ నాయకులు ముందు గళం విప్పారు. ఆ తర్వాత తెలుగు మహిళలు తెరపైకి వచ్చి తమదైన శైలిలో నిరసన వ్యక్తం చేశారు. కోడిగుడ్లతో అమర్నాథ్ ఫ్లెక్సీ మీద కొట్టి దిష్టి బొమ్మ దగ్ధం చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ... అదంతా దిగువ స్థాయిలోనే. కానీ.. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఏకైక మంత్రిని ఉద్దేశించి మాజీ మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యేలు పెద్దగా ఎందుకు రియాక్ట్ అవలేదన్నది బిగ్ క్వశ్చన్. విశాఖ జిల్లాలో టీడీపీ పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. అయినా ఎమ్మెల్యేల స్థాయిలో రియాక్షన్స్ లేకపోవడానికి కారణాలను వెదుకుతున్నాయి రాజకీయ వర్గాలు. అమర్నాథ్ చోడవరంలో అలాంటి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు కాబట్టి... మీ అభిప్రాయం ఏంటని మీడియా అడిగితే స్థానిక ఎమ్మెల్యే రాజు స్పందించారు. రాజకీయాల్లో భాష హుందాగా ఉండాలని, అమర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ముక్తసరిగా చెప్పి





వదిలేశారు. ఇక మూడు రోజుల తర్వాత పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పందించారు. అమర్నాథ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతకు మించి మిగతా కూటమి ఎమ్మెల్యేలు ఎవ్వరూ కిక్కురుమనలేదు. మాట్లాడిన ఇద్దరూ కూడా ఏదో తప్పదన్నట్టు స్పందించారన్న అభిప్రాయం ఉంది. మామూలుగా అయితే.. రాష్ట్ర హోం మంత్రి, అందునా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిని ఉద్దేశించి ఆ స్థాయిలో మాజీ మంత్రి వ్యాఖ్యలు చేసినప్పుడు ఎదురు దాడి నెక్స్ట్ లెవల్‌లో ఉండాలి. పార్టీ నాయకత్వం మొత్తం మూకుమ్మడిగా విరుచుకుపడితోందా అనే భావన ప్రజల్లోకి, పార్టీ శ్రేణుల్లోకి బలంగా వెళ్ళాలి. కానీ ఇక్కడ అలాంటివేం జరక్కపోగా.. తప్పదన్నట్టుగా ఇద్దరు స్పందించారు. మిగతా వాళ్ళంతా మాకేం సంబంధం అన్నట్టుగా ఎందుకు ఉన్నారంటూ ఆరా తీస్తున్నారు పొలిటికల్ పరిశీలకులు. కూటమిగా కాకపోయినా కనీసం టీడీపీ సీనియర్ ఎమ్మెల్యేలుగా అయినా మాజీ మంత్రికి గట్టి కౌంటర్ ఇవ్వవచ్చుగానీ.. ఆ పని కూడా చేయలేకపోవడానికి ప్రత్యేక కారణాలు ఏవైనా ఉన్నాయా అంటూ ఎంక్వైరీ చేస్తున్నారు. ఈ పరిస్థితికి మంత్రి, ఎమ్మెల్యేల మధ్య సమన్వయ లోపమే ప్రధాన కారణం అన్న చర్చ స్థానికంగా జరుగుతోంది. అనితతో పోలిస్తే ఇక్కడ కూటమిలో ఉన్న ఎమ్మెల్యేలంతా రాజకీయంగా సీనియర్లు. అలాంటి చాలా మందికి అవకాశాలు ఆలస్యంగా వస్తే.. అనిత దశాబ్ద కాలంలోనే రెండు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఛాన్స్ దక్కించుకున్నారు. కేబినెట్‌తో పాటు హైకమాండ్ దగ్గర లభిస్తున్న ప్రయారిటీ కారణంగా ఆమె జిల్లా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకునే విషయంలో కాస్త అలసత్వం ప్రదర్శించారని, ఇంకా చెప్పాలంటే నాకేంటి అన్నట్టు వ్యవహరిస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి. విశాఖ సిటీ శాసనసభ్యులు అయితే స్థానిక వ్యవహారాల్లో మంత్రిగా అనిత జోక్యాన్ని అస్సలు అంగీకరించడం లేదన్న గుసగుసలు ఉన్నాయి. అందుకే శాఖాపరమైన అంశాల మీద తప్ప విశాఖ నగరానికి సంబంధించిన వ్యవహారాల్లో ఆమె ప్రమేయం బాగా తగ్గిందని అంటున్నారు.

ఇక్కడ తగ్గింది అనడం కంటే తగ్గించారనడమే కరెక్ట్ అన్నది చాలామంది ఫీలింగ్. ఇక అనకాపల్లి జిల్లా ఎమ్మెల్యేలతోనూ దాదాపు ఇదే వ్యవహార శైలి ఉందట. జిల్లాకు సంబంధించిన అంశాల మీద ఎమ్మెల్యేలతో సమావేశాలు పెట్టడంగానీ, వాళ్ళ అభిప్రాయాలు తీసుకుని అందుకు అనుగుణంగా నిర్ణయాలు అమలు చేయడం కానీ లేదట. అన్నింటికి కేరాఫ్ హైకమాండ్ అంటున్నారని.. అలాంటప్పుడు ఆమెను ఎవరో ఏదో అంటే.. మేం రాజకీయ ఎదురుదాడికి ఎందుకు వెళ్ళాలని ఓ సీనియర్ నేత అన్నారట. దీంతో.. ఉమ్మడి విశాఖ జిల్లాలో హోం మంత్రి ఒంటరి అయ్యారా అన్న సందేహాలు వస్తున్నాయట పరిశీలకులకు. ఈ ఎపిసోడ్ తర్వాత అది క్లియర్‌గా కనిపిస్తోందన్నది వాళ్ళ ఒపీనియన్.

# గిల్ సరికొత్త చరిత్ర.. కోహ్లీ రికార్డు బద్దలు

**స్వదేశంలో అత్యంత వేగంగా 1000 వన్డే పరుగులు చేసిన గిల్**

**ఈ క్రమంలో విరాట్ కోహ్లీ రికార్డును అధిగమించిన యువ బ్యాటర్**

**లిస్ట్ ఏ క్రికెట్‌లో 14,000 పరుగులు పూర్తి చేసిన రోహిత్ శర్మ**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అరుదైన రికార్డు సృష్టించాడు. స్వదేశంలో వన్డే ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 1000 పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రికార్డును అతను బద్దలుకొట్టాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో లక్నో వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో ఈ ఘనత సాధించాడు. అద్భుతమైన ఫామ్‌తో ఆకట్టుకున్న గిల్, ఈ మ్యాచ్‌లో అర్ధశతకం పూర్తి చేసి జట్టును పటిష్ఠ స్థితిలో నిలిపాడు.
ఈ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కూడా మరో మైలురాయిని అందుకున్నాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో 14,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు. అంతకుముందు టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ కోసం భారత జట్టులో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. యువ ఫాస్ట్ బౌలర్ ప్రిన్స్ యాదవ్ ఈ మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. తుది జట్టులోకి కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్ కూడా వచ్చారు. ఇక, ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేస్తున్న భారత్ 30 ఓవర్లు ముగిసేరికి 2 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది.
మూడు వన్డేల ఈ సిరీస్‌లో ఇప్పటికే భారత్ శుభారంభం చేసింది. తొలి వన్డేలో 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి 1-0 ఆధిక్యంలో ఉన్న విషయం తెలిసిందే.

# రెండో వన్డే: టాస్ గెలిచిన ఆఫ్ఘన్.. టీమిండియాలో కొత్త ప్లేయర్ అరంగేట్రం



**హైదరాబాద్ పెన్ పవర్:** లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకానా క్రికెట్ స్టేడియం వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో ఆఫ్ఘనిస్థాన్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసేందుకు టీమిండియా సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో ఇప్పటికే 1-0 ఆధిక్యంలో ఉన్న భారత్, ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తుండగా, సిరీస్‌లో నిలవాలంటే ఆఫ్ఘనిస్థాన్‌కు ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. ఈ మ్యాచ్‌లో భారత జట్టు యాజమాన్యం మరో యువ ఆటగాడికి అవకాశం కల్పించింది. యువ బౌలర్ ప్రిన్స్ యాదవ్‌కు అరంగేట్రం చేసే అవకాశం ఇచ్చింది. దీంతో ఈ సిరీస్‌లో టీమిండియా తరపున అరంగేట్రం చేసిన మూడో ఆటగాడిగా ప్రిన్స్ నిలిచాడు. తొలి వన్డేలో హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్ తమ అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. క్వాడ్ సమస్యల కారణంగా ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఈ మ్యాచ్‌కు అందుబాటులో లేడని జట్టు యాజమాన్యం తెలిపింది. ప్రిన్స్ యాదవ్‌తో పాటు యశస్వి జైస్వాల్, కుల్దీప్ యాదవ్ కూడా తుది జట్టులోకి వచ్చారు.
టాస్ గెలిచిన అనంతరం ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది మాట్లాడుతూ.. “వికెట్ తాజాగా కనిపిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో పిచ్ స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉంది. అందుకే బౌలింగ్ ఎంచుకున్నాం. గత మ్యాచ్‌లో మేం బాగానే ఆడినా భాగస్వామ్యాలు నెలకొల్పడంలో విఫలమయ్యాం. ఒకే ఒక్క భాగస్వామ్యం తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయాం. ఈసారి బలంగా పుంజుకుంటామని ఆశిస్తున్నాం. మా కుర్రాళ్లకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. జట్టులో మూడు మార్పులు చేశాం. నబీ అనారోగ్యంతో, అజ్మత్ గాయంతో దూరమయ్యారు. జియా ఉర్ రెహ్మాన్ కూడా ఆడటం లేదు. వారి స్థానంలో బిలాల్, దర్విష్ రసూలీ, మరో ఆటగాడు జట్టులోకి వచ్చారు” అని తెలిపాడు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. “మేం కూడా టాస్ గెలిచి ఉంటే బౌలింగే ఎంచుకునేవాళ్లం. ప్రస్తుతం ఐదుగురు బౌలర్లతోనే ఆడాల్సి వస్తోంది. కఠిన పరిస్థితులను ఎదుర్కోవడం, భారీ స్కోర్లను ఛేదించడం, బౌలింగ్‌లో పదునుగా రాణించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాం. జట్టులో మూడు మార్పులు జరిగాయి. ప్రిన్స్ అరంగేట్రం చేస్తున్నాడు. అతనితో పాటు కుల్దీప్, జైస్వాల్ కూడా జట్టులోకి వచ్చారు” అని చెప్పాడు.
ధర్మశాలలో వర్షం కారణంగా 25 ఓవర్లకు కుదించిన తొలి వన్డేలో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. పలువురు సీనియర్ ఆటగాళ్లు అందుబాటులో లేకపోవడంతో యువ ఆటగాళ్లకు ఈ సిరీస్ మంచి అవకాశంగా మారింది.

**తుది జట్లు:**

భారత్: యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, గుర్నూర్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్.ఆఫ్ఘనిస్థాన్: రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, సెదిఖుల్లా అటల్, రహ్మత్ షా, హష్మతుల్లా షాహిది (కెప్టెన్), దర్విష్ రసూలీ, రషీద్ ఖాన్, నంగ్యాలియా ఖరోటి, ఏఎం ఘజన్ఫర్, మహ్మద్ సలీం సఫీ, బిలాల్ సమీ.

# వైభవ్‌తో వాగ్వాదం.. శ్రీలంక క్రికెటర్‌కు జరిమానా!



**హైదరాబాద్ పెన్ పవర్:** యువ సంచలనం వైభవ్ సూర్యవంశీతో మైదానంలో ఘర్షణకు దిగిన శ్రీలంక ‘ఏ’ ఆటగాడు విషెన్ హలంబగేపై ఆ దేశ క్రికెట్ బోర్డు (ఎస్ఎల్‌సీ) కఠిన చర్యలు తీసుకున్నట్లు సమాచారం. మ్యాచ్ రిఫరీ ప్రదీప్ జయప్రకాశ్ అందించిన అంపైర్ల నివేదిక ఆధారంగా హలంబగేకు భారీ జరిమానా విధించినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఐసీసీ తరహాలో ఎలాంటి అధికారిక విచారణలు నిర్వహించకుండానే లంక బోర్డు నేరుగా ఈ శిక్ష ఖరారు చేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

**అసలేం జరిగిందంటే**

భారత్-ఏ, శ్రీలంక-ఏ జట్ల మధ్య దంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్ చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా సాగింది. మ్యాచ్ టై అవ్వడంతో సూపర్ ఓవర్‌కు దారితీయగా.. భారత్‌కు చివరి మూడు బంతుల్లో 14 పరుగులు అవసరమైన దశలో వైభవ్ క్రీజులో ఉన్నాడు. అయితే ఆ తీవ్రమైన ఒత్తిడిలో వైభవ్ జట్టును గెలిపించలేకపోయాడు. భారత్ ఓడిపోవడంతో లంక ఆటగాళ్లు హద్దులు దాటి ప్రవర్తించారు.

**స్లెడ్జింగ్‌తో పెరిగిన ఉద్రిక్తత**

నిరాశతో పెవిలియన్ వైపు నడుస్తున్న 15 ఏళ్ల వైభవ్‌ను లక్ష్యంగా చేసుకుని శ్రీలంక ఆటగాళ్లు అవహేళన చేయడం మొదలుపెట్టారు. దాంతో భారత ఆటగాడు సూర్యాంశ్ షెడ్గే రంగంలోకి దిగి లంక ప్లేయర్లను నిలదీశాడు. ఆ వెంటనే వైభవ్ కూడా ముందుకు రావడంతో ఇరు జట్ల ఆటగాళ్లు ఒకరినొకరు తోసుకునే వరకు వెళ్లింది. ఈ విజువల్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.

**వైభవ్‌పై బీసీసీఐ నో యాక్షన్**

ఈ ఘర్షణకు శ్రీలంక ఆటగాళ్ల అతి ప్రవర్తనే కారణమని భావించిన బీసీసీఐ వైభవ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తదుపరి మ్యాచ్‌కు అతడు ఆడేందుకు అవకాశం ఇచ్చారు.

**కౌన్సిలింగ్ అవసరం**

ఈ హై-వోల్టేజ్ డ్రామా నేపథ్యంలో భారత స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే కీలక వ్యాఖ్యలు చేశారు. మ్యాచ్‌ల్లో ఇలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఎదురైనప్పుడు ఆటగాళ్లు తమ భావోద్వేగాలను ఎలా అదుపులో ఉంచుకోవాలో నేర్చుకోవాలని చెప్పారు. ముఖ్యంగా యువ ఆటగాళ్ల ప్రవర్తనపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కాక్ టెయిల్2 ‘అల్లీ’ లుక్‌లో కృతి సనన్ రచ్చ.. ఎమోషనల్ పోస్ట్ వైరల్!

బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ నటించిన క్రేజీ రొమాంటిక్ కామెడీ డ్రామా ‘కాక్ టెయిల్ 2’ జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమాలో ఆమె ‘అల్లీ’ అనే చాలా డిఫరెంట్, బోల్డ్ క్యారెక్టర్‌ను ప్లే చేశారు. రీసెంట్‌గా విడుదలైన ఈమె లుక్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఈ నేపథ్యంలో తనను ఇంత అందంగా, హాట్‌గా చూపించిన తన కాస్ట్యూమ్ డిజైనర్స్, మేకప్ టీమ్, మరియు డైరెక్టర్‌కు థాంక్స్ చెబుతూ కృతి సనన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది.

**‘అల్లీ’ లుక్‌కు సూపర్ రెస్పాన్స్:**

షాహిద్ కపూర్, రష్మిక మందన్నలతో కలిసి కృతి సనన్ నటించిన ‘కాక్ టెయిల్ 2’ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. హోమి అడజానియా డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో కృతి సనన్ సరికొత్త మోడ్రన్ లుక్‌లో కనిపిస్తున్నారు. తన ‘అల్లీ’ క్యారెక్టర్ లుక్స్‌పై ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూసి కృతి ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ క్రెడిట్ అంతా తన వెనుక ఉన్న టీమ్‌దే అంటూ ఇన్‌స్టాలో ఒక స్పెషల్ నోట్ రాసుకొచ్చారు.

**హాట్ అండ్ బ్యూటిఫుల్ కాంబినేషన్:**

“అల్లీ క్యారెక్టర్ నాకు ఒక విషయం నేర్పింది.. హాట్‌గా ఉండటం, బ్యూటిఫుల్‌గా ఉండటం వేర్వేరు కాదు, రెండు కలిస్తేనే అల్లీ” అంటూ కృతి పేర్కొన్నారు. తను కెరీర్‌లో చేసిన క్యారెక్టర్స్‌లో అల్లీ చాలా ఫ్రీ-స్పిరిటెడ్, ఎవరికీ జడ్జ్ చేయని ఒక క్రేజీ క్యారెక్టర్ అని చెప్పారు. ఆ క్యారెక్టర్‌కు తగ్గట్టే తన ఫ్యాషన్ కూడా ఎంతో కేర్ ఫ్రీగా, బ్యూటిఫుల్ ఛాటిక్‌గా ఉంటుందని కృతి వివరించారు.

**స్టైలిస్ట్ అనైతాకు స్పెషల్ థాంక్స్:**

ప్రముఖ స్టైలిస్ట్ అనైతా ష్రాఫ్ అదజానియాకు కృతి సనన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కేవలం బట్టలు డిజైన్ చేయడం మాత్రమే కాకుండా, క్యారెక్టర్ పర్సనాలిటీకి తగ్గట్టుగా లుక్స్ ప్లాన్ చేయడంలో అనైతా గ్రేట్ అని పొగిడారు. ఇక ప్రేక్షకులకు తనలో ఒక సరికొత్త యాంగిల్‌ను చూపించినందుకు థాంక్స్ చెప్పారు. అలాగే అసోసియేట్ స్టైలిస్ట్ సుకృతి గ్రోవర్ హార్డ్ వర్క్‌ను కూడా మెచ్చుకున్నారు.

**బీచ్ హెయిర్, సన్‌కిస్డ్ లుక్ అదిరింది:**


ఈ సినిమాలో కృతి సనన్ హెయిర్ స్టైల్, మేకప్ కూడా చాలా కొత్తగా ఉన్నాయి. ఆసిఫ్ అహ్మద్, అడ్రియన్ జాకబ్స్ తనతో ఎన్నో సినిమాలు చేసినా, ఈసారి తనను సరికొత్తగా ప్రెజెంట్ చేశారని కృతి చెప్పారు. ముఖ్యంగా ‘అల్లీ’ బీచ్ హెయిర్ స్టైల్, బ్రాంజ్డ్ సన్‌కిస్డ్ లుక్ ఇప్పుడు విపరీతంగా ట్రెండ్ అవుతోందని, దానికి సపరేట్ ఫ్యాన్ బేస్ క్రియేట్ అయిందని మురిసిపోయారు.

**కెప్టెన్ ఆఫ్ ద షిప్ హోమి:**

సినిమా డైరెక్టర్ హోమి అడజానియాను ‘మాస్టర్ మైండ్’ అని పిలుస్తూ కృతి ఎమోషనల్ అయ్యారు. అల్లీ క్యారెక్టర్‌ను ఇంత కూల్‌గా డిజైన్ చేసినందుకు, తనను నమ్మినందుకు థాంక్స్ చెప్పారు. నిజానికి హోమి పర్సనాలిటీ నుంచే తాను చాలా విషయాలు అల్లీ క్యారెక్టర్ కోసం తీసుకున్నానని సరదాగా కామెంట్ చేశారు. అలాగే ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో రియలిస్టిక్‌గా, బ్యూటిఫుల్‌గా చూపించిన డీఓపీ శాంతాను కూడా మెచ్చుకున్నారు. “ఆ లొకేషన్లలో నిలబడినప్పుడు ఎంతో గ్రేట్‌ఫుల్‌గా, బ్యూటిఫుల్‌గా, పక్కా అల్లీలా ఫీల్ అయ్యాను” అంటూ కృతి తన పోస్ట్‌ను ముగించారు. జూన్ 19న విడుదల కాబోతున్న ‘కార్టెయిల్ 2’లో కృతి సనన్ నటన, గ్లామర్ ఏ రేంజ్‌లో ఉంటాయో తెలియాలంటే థియేటర్లలో చూడాల్సిందే. ఇక ఏదేమైనా ఈ సినిమాతో కృతి తన కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ లుక్‌తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైపోయింది.



**పూజా హెగ్డే స్టైలిష్ లుక్ వైరల్**





**గ్లామరస్ కొత్త లుక్‌లో మెరిసిపోతున్న ప్రగ్యా జైస్వాల్**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com